



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 27, మార్చి 2025 16 పేజీలు



# భద్రాచలంలో.. ఘోర ప్రమాదం

పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రమాదంలో భవనం (ఫైల్‌ఫోటో)

2వ పేజీలో...

## పేకమేడలా కూలిన ఆరంతస్తుల నిర్మాణ భవనం



రోధిస్తున్న కుటుంబ సభ్యులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగిసేందుకు ముస్తాబవుతున్న వేళ రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడేలా పెనువిషాదం చోటుచేసుకుంది. దేవస్థానానికి కూతవేటు దూరంలో గల సూపర్ బజార్ సెంటర్ వద్ద నెహ్రూ ప్రెస్ రోడ్డులో శ్రీవిజయకనకదుర్గా భవాని దేవస్థానం-భద్రాద్రి భవాని, శ్రీశ్రీశ్రీపతి నేషనల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి తన భార్య అయిన శ్రీనివాసం శ్రీరామ స్వాతి పేరు మీద నిర్మిస్తున్న 6 అంతస్తుల భవనం బుధవారం ఒక్కసారిగా కూలింది.

- శిథిలాల కింద క్షతగాత్రుల ఆర్తనాధాలు
- శిథిలాల కింద చిక్కుకున్న ఆరుగురు కార్మికులు సురక్షితమేనా ?
- మూగజీవాలు సైతం శిథిలాల కింద చిక్కుకున్నట్లు సమాచారం
- అవినీతి అధికారుల కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు
- మతం ముసుగులో అక్రమ వసూళ్ళుతో అక్రమ నిర్మాణాలు
- సంచలనంగా మారిన భద్రాద్రి ఘటన
- జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి
- తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశం
- హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్న కలెక్టర్, ఎస్పీ
- రంగంలోకి దిగిన రెస్క్యూ టీంలు
- వేగంగా తొలగిస్తున్న శిథిలాలు
- నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతా లోపాలతో భవన నిర్మాణం
- కొమ్ముకాస్తున్న అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటున్న ఆదివాసీ సంఘాలు

## మేజర్ పంచాయతీ వేలం పాటలో..

# బినామీలదే హవా

**చర్ల : (ప్రభాతవార్త)**

మేజర్ పంచాయతీలో ప్రతి ఏడాది జరిగే వేలంపాటల్లో అవినీతి రాజ్యమేలుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజర పంచాయితీ సంత తర్వాత అతిపెద్ద సంత చర్ల మార్కెట్ చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి ఆనుకొని ఉండటంతో ఆ ప్రాంతం నుండి వేలాది మంది ఆదివాసీలు ప్రతి నిత్యం ఈ ప్రాంతానికి వచ్చి తమకు అవసరమైన వస్తువులు

- అంతా రింగయ్యారు
- భారీగా పెరిగే ఆదాయానికి గండికొట్టారు
- అధికారుల కనుసన్నల్లోనే అంతా..
- ఎవరివాటా వారిదే..?
- ప్రతి ఏడాది ఇదే తంతు
- మామూళ్లమత్తు షరామాములే
- ప్రేక్షక పాత్ర వహించిన అధికారులు
- తాలాపాపం తిలాపిలికెడు..



9వ పేజీలో...



2వ పేజీలో...

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆడ పిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి పాప తల్లితో పాటు తల్లి అత్తను కలెక్టర్, కల్లూరు ఆర్డీఓ రాజేంద్ర గౌడ్‌తో కలిసి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్

# భద్రాచలంలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

భవనం నిర్మాణంలో సుమారు ఆరుగురు వర్కర్‌లు పనిచేస్తున్నట్లు, భవనం కూలీన అనంతరం ఆరగంట వరకు వారి ఆర్ధానాధాలు వినపడినట్లు చుట్టుపక్కల వారు పేర్కొన్నారు. అయితే ఇట్టి సంఘటన పట్టణం మొత్తం దావాళంలా పాకడంతో సంఘటన స్థలానికి సమీప ప్రజలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఇట్టి సంఘటన గురించి సమాచారం తెలుసుకున్న జిల్లా మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. సంఘటన విషయం తెలియగానే జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిథిలాల్లో ఇరుకున్న క్షతగాత్రులను బయటకు తీయడానికి శ్రమించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి సింగరేణి రిస్క్యూటీంలు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పడిశాల ఉపేందర్, చల్లా కామేష్ అనే ఇద్దరు మేస్త్రీలు ఉదయం నిర్మాణం కొరకు పనిచేయడానికి వచ్చారని, వారి ఫోన్‌లు పనిచేయడం లేదని, బహుషా శిథిలాల్లో ఇరుక్కుపోయుంటారని కుటుంబసభ్యుల శోకసంద్రంలో మునిగిపోయారు. భద్రాచలం డివిజన్ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఏజెన్సీ చట్టాల ప్రకారం ఇక్కడ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు అనుమతులు ఉండవు. ఇట్టి నిబంధనలను ఆసరాగా తీసుకుని ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి లేకుండానే అవినీతి అధికారులకు జేబులు తడుపుతూ అక్రమ నిర్మాణాలకు అనేకమంది పూనుకుంటున్నారు. ఈ విధంగా నిబంధనలకు తిలోధకాలు పలికి అధికారుల కన్నుసన్నల్లోనే ముడుపులు ఇచ్చి నిర్మించిన అక్రమ భవనమే నేడు అనేకమంది ప్రాణాలను బలిగొందని, దీనికి కారకులైన భవన యజమాని, ఇట్టి నిర్మాణాలను అడ్డుకోకుండా సహకరించిన స్థానిక గ్రామపంచాయతీ ఈవో, సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి.

**–పేకమేడల కూలిన 6 అంతస్తుల నిర్మాణ భవనం**

భద్రాచలంలో బుధవారం జరిగిన సంఘటనపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. 6 అంతస్తుల భవనం నిర్మాణ దశలో కుప్పకూలడం ఏమిటి ..? అసలు ఏం జరిగింది ..? ఎలా జరిగింది ..? దీనికి గల కారణాలు ఏంటి అని అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. దీనిపై ప్రభాతవార్త సేకరించిన వివరాల ప్రకారం ... భద్రాచలం సూపర్‌బజార్ సెంటర్ సమీపంలో గత 30 సంవత్సరాల శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి ఆరు గదులు గల నామమాత్రపు భవనంలో నివాసం ఉంటూ ఆర్థిక పరమైన సమస్యల రీత్యా భద్రాచలం నుంచి మకాం మార్చాడు. సుమారు మూడు సంవత్సరాల క్రితం మరలా భద్రాచలంలో ప్రత్యక్షమై తాను ఆత్యాధ్మిక





గురువునని, తాను తన భార్య విజయకనకదుర్గాభవాని భక్తులమని, వారి ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, గతంలో నివసించిన గృహాన్ని వివిధ రకాల దేవతా ప్రతిమలను అమర్చి దేవాలయం మాదిరిగా మార్చేశారు. దీని ద్వారా మత ప్రచారం మొదలు పెట్టి భక్తుల నుంచి భారీ స్థాయిలో విరాళాలు సేకరిస్తూ అదే భవనంపై ఒకదానిపై ఒకటి పేకమేడల్లా 6 స్లాబ్‌లను నిర్మించారు. అమ్మవారి పేరు చెప్పి విరాళాలు సేకరిస్తూ ఇంత భారీ స్థాయిలో భవన నిర్మాణం చేపట్టారు కానీ ... అట్టి నిర్మాణానికి ఏ కోశనా నాణ్యత ప్రమాణాలను కానీ, ఇంజనీరింగ్ అధికారుల అభిప్రాయాలను కానీ, స్థానిక అధికారుల అనుమతులు కానీ తీసుకోకుండా సుమారు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన 9 అంగుళాల పిల్లర్ల కాలంపైనే ఇన్ని అంతస్తులను నిర్మించడం జరిగింది. అటువైపుగా వెళ్ళిన ప్రతి ఒక్కరూ ఈ భవనం నిలుస్తుందా ..? ఇంత ప్రమాద భరితంగా నిర్మిస్తున్నారు ...? అని ప్రశ్నిస్తే వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరు అమ్మవారి ఆగ్రహానికి గురై భస్మాం అవుతారని శాపనార్థాలు పెట్టారు. ఇదిలా చాలదన్నట్లుగా భవనం మొదటి అంతస్తులో ఆరు పిల్లర్లకు ఆరు దేవతా మూర్తుల ప్రతిమలను ఏర్పాటు చేయడం కొరకు నిర్ణయించాడు. అందులో భాగంగా సుతారి మేస్త్రీలు, కూలీలు పిల్లర్లకు దేవతామూర్తుల ప్రతిమలను అమర్చడానికి గ్యాస్‌కట్టర్‌ల ద్వారా మరమ్మత్తు పనులు చేస్తుండగా ఒక్కసారిగా భవనం పేకమేడలా కూలిపోవడం జరిగిందని స్థానికులు తెలియజేస్తున్నారు.

**–హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**

తెలంగాణ రాష్ట్రం యావత్తు ఒక్కసారిగా విస్మయానికి గురిచేసిన భద్రాచలంలో భవనం కూలిపోయిన సంఘటనతో ప్రభుత్వ ఆదేశాల మేరకు హుటాహుటిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. ఈ అధికారులు రావడంతోనే సంఘటన ప్రదేశంలోని ప్రజలను అక్కడ నుంచి పంపించి ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి పకడ్బందీ చర్యలు నడుమ సహాయక చర్యలు చేపట్టారు. సింగరేణి సంస్థ నుంచి నిపుణులైన రిస్క్యూ టీంను రప్పించి భవనం కింద చిక్కుకున్న క్షతగాత్రులను రక్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే బుధవారం రాత్రి 8 గంటల వరకు సహాయక చర్యలు ముమ్మరంగా నిర్వహించినా ఏ ఒక్కరిని కూడా బయటకు తీసుకురావడం సాధ్యపడలేదు. శిథిలాల కింద నుంచి క్షతగాత్రుల రోధనలు వినిపిస్తున్నట్లుగా అనిపించడంతో ఆక్సిజన్ సిలిండర్‌ల ద్వారా ఆక్సిజన్‌ను



పంపించే ఏర్పాట్లు చేశారు. ఇట్టి సంఘటనపై జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అసెంబ్లీ సమావేశాల్లో ఉండడం వలన అక్కడ నుంచే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, అటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా అదికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సంఘటన ప్రదేశానికి చేరుకుని క్షతగాత్రుల బంధువులను ఓదార్చి అధికారులకు తగు సూచనలు అందించారు.

**–కొమ్ముకాస్తున్న అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటున్న ఆదివాసీ సంఘాలు**

భద్రాచలం పట్టణంలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ బహుళ అంతస్తుల వ్యాపార సముదాయాలను నిర్మిస్తుంటే వారి నుంచి భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని స్థానిక అధికారులు ప్రోత్సహిస్తున్నారని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ ఆరోపించారు. బుధవారం కుప్పకూలీన అక్రమ నిర్మాణంపై స్థానిక గ్రామపంచాయతీ ఈవోకు, ఐటిడిఏ పీవోకు, జిల్లా కలెక్టర్‌కు పలు దఫాలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని, నేడు ఇంత ఘోరం జరిగిందని, ఆనాడు ఫిర్యాదులు పట్టించుకుని ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకుని ఉంటే ఇంతమంది క్షతగాత్రులు బలయ్యే వారా అని, ఎటువంటి ప్రాణనష్టం జరిగినా వాటిని పూర్తి స్థాయిలో స్థానిక పంచాయతీ ఈవో బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇట్టి అక్రమ నిర్మాణం చేపట్టిన భవన యజమానులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇట్టి సంఘటనను పరిగణలోకి తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం పట్టణంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల అన్నింటిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. స్థానిక గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి హోదాలో ఉన్న ఐటిడిఏ పీవో విధుల పట్ల సక్రమంగా పనిచేసి ఉంటే ఇటువంటి సంఘటనలు జరిగేవి కాదని, దీనికి ప్రత్యేకాధికారి, ఈవో బాధ్యత వహించాలని కోరారు.

## యువత కోసం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్వీకరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

## ఆడపిల్ల పుట్టడం అదృష్టం

(మొదటి పేజీ తరువాయి..)

సన్మానించారు. ఈ సందర్భంగా పాపను ఎత్తుకుని కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంట్లో పుట్టిన ఆడ పిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.సురేష్‌కుమార్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సిడిపిఓలు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.

**గ్రామంలో రోడ్లను పరిశీలించిన కలెక్టర్...**

గ్రామంలోని ఎక్కువగా పూరిళ్ళు ఉండటంతో డ్రైన్ల సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు తమకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరగా ఆయన రోడ్లను పరిశీలించి పిఆర్ ఎఈతో అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.




# విద్యానగర్ కాలనీలో దొంగల బీభత్సం

**- పట్టపగలే పెట్రేగి పోతున్న చోరులు**

**- భయాందోళనలో కాలనీ ప్రజలు**

**చంచుపల్లి, మార్చి 26 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో దొంగల బీభత్సం సృష్టిస్తున్నారు. పోలీసుల పెట్రోలింగ్ ప్రధాన రహదారిపై తప్ప అంతర్గత రహదారుల ప్రాంతాల్లో పర్యవేక్షణ కరువైంది. పట్టపగలే దొంగలు పెట్రేగిపోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంచుపల్లి మండలంలో వేగంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న గ్రామం విద్యానగర్ గ్రామపంచాయితీ. అందులో రోడ్ నెంబర్ 28 ఇంటి నెంబర్ 3-1-177/ఏ ఇంటిలో దొంగలు పట్టపగలు సుమారు ఉదయం 11 గంటల నుండి 12 గంటల సమయంలో దొంగలు దొంగతనానికి విఫల యత్నం చేశారు. ఆయొక్క ఇంటికి వేసిన తాళం పగలగొట్టిన కూడా రాకపోవడంతో దొంగలు పరైయ్యారు. ఇదే రోడ్ నెంబర్‌లో మూడవ సంఘటన. ఇంతకు ముందు గతంలో ఇదే ఇంటికి



సమీపాన ఒక ఇంటి నందు కూడా దొంగతనం జరిగింది. ఇది జరిగిన కొన్నిరోజుల వ్యవధిలోనే తెల్లవారు జామున ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఇంటిముందు వాకిలి ఊడ్చి కల్లాపిచ్చల్లుతున్న ఒక మధ్య వయస్కురాలి మెడలో నుండి తాళిపుస్తెలు లాక్కుని పరారవ్వడం జరిగింది. ఈ యొక్క సంఘటనలతో మహిళలు ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. విద్యానగర్ కాలనీ ప్రజలుఇల్లు వదిలి ఏదైనా ఊరికివెళ్ళాలన్న, పెళ్ళిళ్ళు పేరంటాలకు వెళ్ళాలన్న ఈ దొంగల బీభత్సానికి భయభ్రాంతులకు గురౌతున్నారు. దయచేసి పోలీసులు గ్రామంపై ప్రత్యేక మైన నిఘా పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

# పోలీస్ స్టేషన్ ముందే బైక్ మాయం

**- పోలీసులకు సవాల్ విసురుతున్న బైక్ దొంగలు**




**చంద్రుగొండ ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని బైక్ దొంగలు రోజురోజుకి మితిమీరి పోలీసులకు సవాల్ విసిరుతున్నారు. మారుమూల గ్రామాలలో కాకుండా మండల హెడ్ కోటరు అది ప్రధాన సెంటర్ పోలీస్ స్టేషన్ ముందే బైక్ మాయం కావడంతో పోలీసులపై బైక్ యజమానులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ ప్రధాన సెంటర్లో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ యాదగిరి అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ ముందు కుక్కడం సీతయ్య ఇంట్లో అద్దెకు ఉండగా ఇంటిముందు పార్క్ చేసిన పల్సర్ బైక్ను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. గుర్తించిన యాదగిరి బుధవారం ఉదయాన్నే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాది చేసినట్లు యాదగిరి తెలిపారు. ఇది ఇలా ఉండగా మండలంలో రోజురోజుకీ బైకులు దొంగతనానికి గురికావడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇండ్ల ముందున్న బైకులు సైతం మాయం కావడంతో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నారా లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా అదే ఇంటి ముందు ఉన్న మరో బైక్‌ని దొంగలించడం కొసమెరుపు.

# గొలుసు దొంగల అరెస్ట్

**- మీడియా సమావేశంలో వివరాలు తెలిపిన ఏసిపి రఘు**

**కల్లూరు మార్చి 26, ప్రభాతవార్త :**



గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని కొర్లగూడెం, కప్పల బంధం రోడ్డు నందు గుర్తు తెలియని వ్యక్తులు గొలుసులు దొంగిలించడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి గొలుసు దొంగతనం చేసిన వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏసీపి రఘు కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం నామవరం గ్రామానికి చెందిన మూడ్ రమేష్, మూడ్ గణేష్, వెంకటాద్రిగూడెంకి చెందిన కిరణ్ అనే ముగ్గురు స్నేహితులు చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో 2024 జులై మూడో తేదీన రాత్రి సుమారు 09:30 గంటల సమయంలో కల్లూరు వచ్చి కప్పల బంధం రోడ్డు నందు విశ్రాంత ఉపాధ్యాయుడు కోటికన్యాదానం నరసింహచార్యులు (80) బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి ఇంటికి జాతకం పేరుతో రాత్రి సమయంలో వెళ్లగా కండ్లు సరిగా కనపడవు పగటిపూట రమ్మనడంతో దొంగతనం చేయటం కుదరక మళ్ళీ 06.06.2024 న రాత్రి పది గంటల సమయంలో మూడ్ రమేష్, మూడ్ గణేష్ లు సదరు వృద్ధుని వద్దకి బండి పై వచ్చి రమేష్ బండిమీద ఉండగా గణేష్ వారిని పిలిచి మరలా జాతకం చెప్పమని కోరారని, సదరు వ్యక్తి రాత్రి సమయంలో జాతకం చెప్పలేనని చెప్పాను కదా అని అనగా, గణేష్ పగలు వ్యవసాయ పనుల వల్ల రాలేకపోతున్నామని చెప్పి, జాతకం కోసం మరలా రేపు ఉదయం వస్తానులే అని దాహం వేస్తుంది మంచినీళ్లు కావాలని గణేష్ అడిగారని, నరసింహచార్యులు గ్లాసులో మంచినీళ్లు ఇచ్చే సమయంలో అతని మెడలోని సుమారు 25 గ్రాముల బంగారపు చైన్ లాక్కొని వెళ్లారు. ఈ ఇద్దరు వ్యక్తులు సెప్టెంబర్ 17న మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో బండి మీద వెళ్తూ కిష్టారం వై జంక్షన్ వద్ద టీవీఎస్ జూపిటర్ మోపెడ్ పై వెళుతున్న భార్యాభర్తలుని అనుసరించి వెనక కూర్చున్న మహిళ మెడలోని 25 గ్రాముల 75వేల విలువైన బంగారు పుస్తెలతాడుని



దొంగిలించారు. 2024 నవంబర్ 25 తెల్లవారుజాము ఉదయం 4 గంటల సమయంలో సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో వరండాలో నిద్రిస్తున్న మహిళ మెడలోనుంచి సుమారు ఐదు గ్రాములు బరువు గల 15 వేల విలువైన ఒక బంగారు బిళ్ళల గొలుసుని దొంగిలించినారు. 2025 మార్చి 17న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో ఒక మహిళ ఇంటిదగ్గరలో రోడ్డుపై పశువుల పేడ తీస్తుండగా సదరు రమేష్ మరియు గణేష్ లు ఇద్దరు బండిమీద వచ్చి ఆమె మెడలోని 20 గ్రాముల బరువైన రూ.65 వేల బంగారు నాన్ త్రాడు ని లాక్కొని పారిపోయారు. రమేష్ కి కల్లూరు మండలంలో చేసిన రెండు దొంగతనలకి సంబంధించిన బంగారంను అమ్ముకుని సొమ్ము చేసుకొనుటకు మరియు తదుపరి దొంగతనాలు చేయుటకు రెక్కి నిర్వహించడానికి నమ్మదగిన సమాచారం మేరకు కప్పలబంధం రోడ్డు వద్ద ఉదయం 11:30 గంటల సమయంలో కల్లూరు పోలీస్ వారు అనుమానస్పదంగా తిరుగుచున్న సదరు వ్యక్తిని గుర్తించి, విచారించగా అతను గణేష్ తో కలిసి చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారు. సదరు రమేష్ వద్ద నుంచి కప్పలబంధం రోడ్డు లో వృద్ధ బ్రాహ్మణ వ్యక్తి వద్ద నుంచి దొంగిలించిన సుమారు 25 గ్రాములు బంగారు చైన్ మరియు కొర్లగూడెం గ్రామంలో మహిళా వద్ద నుంచి దొంగిలించిన సుమారు 20 గ్రాముల బంగారు నాన్ త్రాడుని స్వాధీన పర్చుకున్నారు. గతంలో సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 2 కేసులలో దొంగిలించిన బంగారు గొలుసులను అమ్ముకోగా, రమేష్ వాటాగా వచ్చిన డబ్బుల్లో ఖర్చుపెట్టుకోగా మిగిలిన డబ్బులు సుమారు 30 వేల రూపాయలను సదరు మూడ్ రమేష్ వద్ద నుంచి స్వాధీన పరుచుకొని అరెస్ట్ చేసినారు. ముద్దాయి గణేష్ కోసం కల్లూరు పోలీస్ వారు గాలింపు చర్యలు చేపట్టినారు. అరెస్ట్ చేసిన రమేష్ ను సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. సి సి ఎస్ ఖమ్మం వారి సహకారంతో గొలుసు దొంగలని పట్టుకొనుటలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సి ఐ ముత్తిలింగయ్య, ఎస్ ఐ హరితని మరియు కల్లూరు పోలీస్ సిబ్బందిని ఏసీపి రఘు కల్లూరు అభినందించారు.

# రైతు ఆత్మహత్య

**ఖమ్మం రూరల్,ప్రభాతవార్త:**

వేసిన పంట దిగుబడి రాకపోవడంతో మనస్థాపంతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖమ్మం రూరల్ మండలం మంగళిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోనగిరి ఉప్పలయ్య ఒక ఎకరం తనకున్న భూమితో పాటు అదే గ్రామానికి చెందిన రవీందర్ వద్ద 4 ఎకరాల భూమి కౌలుకు తీసుకుని అట్టి భూమిలో మిర్చి పంటను సాగు చేశాడు. వేసిన పంట చేతికి రావడంతో ఖమ్మం మిర్చి మార్కెట్ కి వెళ్లి పంట అమ్ముకొని వచ్చినా కానీ పంట డబ్బులు ఎటు సరిపోలేదని, పెట్టిన పెట్టుబడి అందక, చేసిన అప్పులు కూడా తీరేలా లేవని తీవ్రమైన స్థాపంతో మదనపడి చేసిన అప్పులు ఎలా తీర్చాలని దిగాలుతో మిర్చి తోటలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య బోనగిరి ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ ఎస్సై తెలిపారు.

# రహదారి ప్రమాదంలో యువకుడుకి తీవ్ర గాయాలు

**కారేపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో పోలంపల్లి గ్రామానికి చెందిన ఈసం వినీత్ తీవ్రంగా గాయపడగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు



స్థానికుల కథనం ప్రకారం పోలంపల్లి గ్రామం నుండి కారేపల్లికి మోటార్ సైకిల్ పై వస్తున్న క్రమంలో గుప్తా హార్డ్వేర్ దగ్గర ఎదురుగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మోటార్ వాహనంపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స చేశారు అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

**- ఇద్దరికి స్వల్ప గాయాలు**

**మధిర మార్చి 26 ప్రభాతవార్త :**



మద్యం మత్తులో కారు నడుపుతూ ప్రమాదవశాత్తు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన సంఘటన బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడు పల్లి శివారులో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన ఎస్ కే రఫీ, ప్రసాద్ అనే ఇరువురు వ్యక్తులు మధిర నుండి మడుపల్లి మీదుగా కారులో ప్రయాణిస్తూ ఈ ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. అత్యవసర బెలూన్లు తెచ్చుకోవడం తో ప్రయాణిస్తున్న ఇరువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న మధిర పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని మధిర ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. వీరు మద్యం మత్తులో వాహనాన్ని నడిపినట్లు గుర్తించినట్లు వీరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ అదనపు ఎస్ఐ చంద్రశేఖర రావు తెలిపారు.

# కానిస్టేబుల్‌పై దాడి ఘటనలో జైలు శిక్ష

**ముదిగొండ ప్రభాతవార్త:**

2017 సంవత్సరంలో 31 న ముదిగొండ సెంటర్లో గొడవ జరుగుతుందని స్థానికులు పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో ముదిగొండ పోలీస్ స్టేషన్ నుంచి ఒక కానిస్టేబుల్ అక్కడికి వెళ్ళగా, సెంటర్లోముగ్గురు ఆటో డ్రైవర్లు కార్ డ్రైవర్లు కలిసి కూర్చొని మద్యం సేవిస్తున్నారు. అక్కడికి వెళ్ళిన కానిస్టేబుల్ పై ఆటో డ్రైవర్లు దాడి చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి మరో కానిస్టేబుల్ వెళ్ళగా, అతనిపై కూడా దాడి చేశారు. కానిస్టేబుల్ పై దాడి ఘటనపై స్టేషన్లో కేసు నమోదు అయింది. దాడి ఘటనలో ఇరుకు రమేష్, తండ్రి. నాగయ్య, నివాసం. ముదిగొండ కు చెందిన అతనికి కోర్టు వారు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ. 5000/ ల జరిమానా విధించారని ముదిగొండ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ. మురళి, తెలిపారు.

# గిరిజన మ్యూజియం ఏర్పాటు పట్ల సీఎం రేవంత్ హర్షం

## -ట్రైబల్ మ్యూజియం సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించిన సీఎం రేవంత్



**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన తెగలకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడంతో వారి సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే విధంగా అవకాశం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియం సంబంధించిన బ్రోచర్లను శాసనసభ ఆవరణ లోని తన ఛాంబర్ లో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, మట్టా రాఘమై దయానంద్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనుల జీవన విధానాలు సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు వేష భాషలు హస్త కళలను పాతకాలపు వస్తువులను వారి యొక్క వ్యవసాయ పద్ధతులను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఈ మ్యూజియం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. భద్రాచలంలో కొలువైయున్న ఈ సీతారామచంద్రస్వామి దేవస్థానం పవిత్ర క్షేత్రంగా ఖ్యాతి గడిచిందని, దేశం నలుమూలల నుండి భక్తులు అక్కడికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారని, అటువంటి పవిత్ర క్షేత్రమైన భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ ప్రభుత్వం తప్పనిసరిగా బాధ్యత తీసుకుంటుందని, గిరిజనుల జీవన విధానం సాంప్రదాయాలు క్రమంగా అంతరించిపోతున్న తరుణంలో నేటి యువతరానికి గిరిజనుల వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి మ్యూజియం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభ ప్రపంచానికి చాటెందుకు వారి కులవృత్తులను తయారు చేసుకొని మార్కెట్ చేసుకునేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుందని, భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఈ మ్యూజియం ఏర్పాటు ఒక కీలకమైన అడుగు అని, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు సంబంధించిన మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపించిన ఐటీడీఏ పీవో రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

# మానసిక ప్రశాంతత ఆనందానికి యోగ ఎంతో ఉపయోగకరం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**





మానసిక ప్రశాంతత, ఆనందానికి యోగ, ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ప్రతినిధులు అన్నారు. దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో గత మూడు రోజులుగా ఆ సంస్థ నిర్వహిస్తున్న యోగ, మెడిటేషన్ తరగతులు బుధవారం ముగిసాయి. బుధవారం జరిగిన యోగ తరగతుల్లో అనేక మంది మహిళలు, పెద్దలు, పిల్లలు పాల్గొని యోగ చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. యోగ ద్వారా తమ ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి పరద్రోవచ్చని, యోగ వల్ల ఎన్నో ఆరోగ్య ఉపయోగాలు ఉన్నాయని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 30 నిమిషాలు పాటు యోగ, మెడిటేషన్ చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయని వారు తెలిపారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉచిత యోగ తరగతులు నిర్వహించేందుకు అన్ని విధాల సహాయ సహాకారాలు అందించిన ముత్యాలమ్మ గుడి చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి, వై.రవి కుమార్, రుక్మిణీ పలువురు పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు సీతామహాలక్ష్మి, సాయి దీప్తి, సత్యవతి, శారద, శేఖర్, బిబికే రాజు, మల్లారెడ్డి, వీరయ్య, మోహన్ పలువురు దుమ్ముగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వారంతపు సంత వేలంపాట కరారు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్త దంతేనం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వారంతాపు సంతా వేలంపాటును దుమ్ముగూడెం ఎంపీడీవో బి.రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను వారంతాపు సంతలో ఆసిలు వసూలు చేయటకు ఈ వేలంపాట నిర్వహించారు. పొడియం సుబ్బరావు అనే వ్యక్తి హెచ్చు పాట దారుడిగా నిలిచి రూ.66,000లకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి, కొత్తదంతేనం గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

రబి సీజన్‌కు సంబంధించి దుమ్ముగూడెం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ అధ్యక్షతన రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రబి సీజన్‌లో పండించిన వరి పంటను కొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తహసిల్దార్ సమీక్షించారు. దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద, కే.లక్ష్మీపురం గ్రామంలో తదితర గ్రామాల్లో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ ఈ.జయరాజు, సీఏటిఎస్ సీఈఓ పి.హిమబిందు, ఏఓ నవీన్ కుమార్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# భద్రాచలం ఘటనకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## -సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ బాణోతు హుస్సేన్ నాయక్



**సారపాక, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే బుధవారం భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న 6 అంతస్థుల భవనం నేలకొరిగిందని సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ బాణోతు హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ మేరకు భద్రాచలం గ్రామ పంచాయతీ సారపాక గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న ఐటీడీఏ పీఓ ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడంపై అధికారుల పనితీరు అర్థమవుతుందని, అఖిల భారతస్థాయిలో పరీక్షల్లో ఉత్తీర్ణులైన స్థాయి అధికారి ఉన్న ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం ఏజెన్సీ ప్రాంత వాసుల శాపంగా మారిందని, ఈ భవన నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో కూడా ఆ ప్రాంత వాసులు పలుమార్లు పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకవడం, ఏదైనా సంఘటన జరిగి ప్రాణ నష్టం జరిగినప్పుడు మాత్రమే హుటాహుటిన జిల్లా యంత్రాంగం హడావుడి చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఈ ఘటనపై ఐటీడీఏ పీఓ ,గ్రామ పంచాయతీ ఈఓలే పూర్తి బాధ్యత వహించాలని, మరణించిన భవననిర్మాణ కార్మికుల కుటుంబాలకు రూ.కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకనైనా భద్రాచలం, సారపాక ప్రాంతాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరగకుండా చూడాలని, చట్టవ్యతిరేకమైన నిర్మించిన బహుళ అంతస్థులను ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని కోరారు.

# నాణ్యత ప్రమాణాలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టాలి

## హౌసింగ్ పీడీ శంకర్

**బూర్గంపహాడ్, మార్చి 27,ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని హౌసింగ్ పీడీ శంకర్ అన్నారు. మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇల్లు ను బుధవారం ఎంపీడీవో జమలారెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కల సహకారం నెరవేరుతున్నందున మంజూరైన ప్రతి ఇల్లు కూడా నిర్మాణ విషయంలో రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఇంటి నిర్మాణ విషయంలో ఖాళీ స్థలాల్లో ఉన్నవారు వెంటనే నిర్మాణ పనులు కొనసాగించాలని తెలిపారు. ఆర్వత కలిగి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధికారుల సంప్రదించి నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన ఇల్లు నిర్మాణాలు పూర్తి కావాలని అందుకు అధికారులు దగ్గరుండి చూసుకోవాలని సూచించారు . నిర్మాణం జరుగుతున్న సమయంలో విడతలవారీగా లబ్ధిదార్ల ఎకౌంట్లో డబ్బులు జమ అవుతూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, తదితరులు ఉన్నారు.



# డీఎంఎఫ్ నిధులు చెల్లించి భూమి కొనుగోలు చేసి ఇవ్వొచ్చు

- జర్నలిస్టుల డిమాండ్ న్యాయమైనది
- ఏడవ రోజుకు చేరుకున్న నిరసన కార్యక్రమం

**కొత్తగూడెం, మార్చి 26 – ప్రభాతవార్త:**




జర్నలిస్టులు తమ ఇండ్ల సాధన కోసం చేస్తున్న నిరసన న్యాయమైనదని సింగరేణి రిటైర్డ్ జీఎం ఎ. ఆనందరావు అన్నారు. కోడి కుయకముందే సమాజాన్ని మేల్కొలి, ఎక్కడ ఏ సంఘటన జరిగిన తక్షణమే వార్త ప్రపంచానికి చాటిచెప్పే జర్నలిస్టులు దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలం కోసం ఎదురుచూస్తున్నారని వారి కోరికను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక వేత్త, యువ నాయకులు బండి విజయ భాస్కర్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రాజకీయ నాయకులు ప్రతిపక్షంలో వున్నప్పుడు జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను విస్మరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎంఎఫ్ నిధులతో పట్టణంలో రోడ్డు మీదే రోడ్డు వేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఆ నిధులతో జర్నలిస్టు లకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలకు మానవత్వంతో నగదు చెల్లించి కొనుగోలు చేసి ఇవ్వవొచ్చని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టు ల న్యాయమైన డిమాండ్ ను తేర్చాలన్నారు. పర్యావరణ ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ నిరసన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. మొక్కల రాజశేఖర్ గా నన్ను ప్రపంచానికి పరిచయం చేసిందే మీడియా సోదరులని, అలాంటి మీడియా మిత్రులు తమ సమస్యల కోసం నిరసన చేపట్టడం ఎంతో బాధాకరమని అన్నారు. మీడియా వల్లే నాకు ప్రధాని మోడీ తో మాట్లాడే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరారు. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి సొప్పరి క్రాంతి , జిల్లా నాయకులు బండారి సాగర్, బుర్ర సతీష్, కొల హరీష్, ముత్యాల రాజేష్, దద్దగూటి కిరణ్, ఆచార్య మద్దెల శివ కుమార్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఏడవ రోజు దీక్షలో జర్నలిజం వృత్తి చేస్తూ మరణించిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వానికి మాకు స్థలం ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి వేడుకొన్నారు. ఈ సందర్భంగా తొలుత అమరులైన వారికి రెండు నిమిషాలు మోనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల, ఛానెళ్ల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు..

- త్రీటౌన్ సీఐ శివ ప్రసాద్

**కొత్తగూడెం క్రైం, మార్చి 26 – ప్రభాతవార్త:**




ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని శివ ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం గ్రామం లో ప్రజలతో మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న, ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం అందించే వారికి పారితోషకం అందిస్తామని సీఐ తెలిపారు

# పేద ముస్లీం కుటుంబాలను సంతోషంగా ఉంచేందుకే తోఫా పంపిణీ

- పేదల ఆకలిని గుర్తిస్తునన టీఎన్ఆర్ ట్రస్టు, ఖాజీమ్అలీ అభినందనీయులు
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా
- 225 మంది పేద ముస్లీంకుటుంబాలకు తోఫా పంపిణీ

**చుంచుపల్లి, మార్చి 26 – ప్రభాతవార్త:**






రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయిం ఖురేషి అన్నారు. సుజాతనగర్ మండలంలో పరిధిలో 150 మంది, చుంచుపల్లి మండలం వుమ్మడి పెనగడప జీపీలోని 75 మంది పేద ముస్లీంలను గుర్తించి వారికి పండుగకు అవసరమయ్యే తోఫాను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వర్రావు, ఆయన స్నేహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణికి తమ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అన్ని పండుగలను జరుపుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టుకోకుండా ముస్లీం పేద కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బంగడుపుకునేందుకు కుట్ర చేస్తున్నారని, ఈ కుట్రలను ప్రజలు గమనించి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, టీఎన్ఆర్ భాద్యులు తాండ్ర బుచ్చిబాబు, కోదుమూరి పుల్లారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, కొమారి హనుమంత రావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వ రావు, హనీష్, అల్లాహ బక్షా, కృష్ణ, నీదాల సుధాకర్, తాజుద్దిన్, మన్నే సంబశివరావు, బద్ధరావు, ఉదయ్, భాస్కర్, రవి, శ్రీను, ఖాసీం ఖాన్, రహీమ్ జానీ, జయచందర్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కార్పొరేషన్ ఏర్పాటు బిల్లు అసెంబ్లీలో ఆమోదం హర్షణీయం

**కొత్తగూడెం, మార్చి 26 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లు అసెంబ్లీలో ఆమోదంపై రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లీంలు హర్షం వ్యక్తం చేశారు. పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేనికి ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పాల్వంచ మునిసిపాలిటీ తో పాటు సుజాతనగర్ మండల పరిధిలో ని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించిన సందర్భంగా పట్టుబట్టి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతోనే కార్పొరేషన్ ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషిచేసి కార్పొరేషను సాధించిన కొత్తగూడెం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ముస్లిం మైనార్టీల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, సీనియర్ న్యాయవాది ఎం ఏ రజాక్,రంజాన్ ఖాన్, ఎండీ అన్వార్, ఎండీ జమాల్, ఎండీ ఆఫ్జాల్ భూక్యా రవి, బాబుజని ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 26 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పలు కేసులలోని నిందితుడి ఆస్తుల జప్తుగంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను జప్తు చేసే విధంగా కృషి చేసిన జూలూరుపాడు పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

దుగ్గెంపూడి శివ శంకర్ రెడ్డి (బూర్గంపాడు మండలం, తాళ్లగొమ్మూరు సారపాక, కోయగూడెం గ్రామపంచాయతీ), నాగేంద్రబాబు (మసీదు రోడ్డు,సారపాక,బూర్గంపాడు మండలం) ఇద్దరూ కలిసి నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ జూలూరుపాడు పోలీసులకు 08-09-2024న పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టులో హాజరు పరిచడమైనది.ప్రధాన నిందితుడైన దుగ్గంపూడి శివశంకర్ రెడ్డి గంజాయి ద్వారా సంపాదించిన డబ్బులతో తన తండ్రి దుగ్గంపూడి వెంకటరెడ్డి పేరుమీద కోయగూడెం గ్రామపంచాయతీ బూర్గంపాడు మండలంలో ఇల్లు కట్టించినాడు. తన తల్లి దుగ్గంపూడి యశోద పేరుమీద ఏపీ 09 ఏజెడ్ 9868 అనే నంబరు గల ఇన్నోవా కారు కొనుగోలు చేసినాడు. ఇతను హైదరాబాద్ గోకుల్ క్రాస్‌రోడ్ బ్రాంచ్‌లో సేవింగ్ అకౌంట్, కరెంట్ అకౌంట్లను ఓపెన్ చేసి వాటి ద్వారా లావాదేవీలను నడిపారు. కనుక గంజాయిని అక్రమ రవాణా చేసి సంపాదించిన డబ్బులతో ఇట్టి ఆస్తులను కొనుగోలు చేసినందున వాటిని జప్తు చేయడానికి జూలూరుపాడు సిఐ ఇంద్రసేనా రెడ్డి కాంపిటెంట్ అథారిటీ,చెన్నైద్వారా ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకుని, దుగ్గంపూడి శివ శంకర్ రెడ్డి గంజాయి ద్వారా సంపాదించిన అక్రమ ఆస్తులను, బ్యాంకు అకౌంట్‌లను సీజ్ చేసినారు.గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిని జైలుకు పంపించడమే కాక వారి యొక్క ఆస్తులను కూడా జప్తు చేసే విధంగా కృషి చేసిన జూలూరుపాడు సిఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలి

**- బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి**

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి**

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ, మార్చి 26 - ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్పనగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక పథకాలు చేపడుతున్నదని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం గావించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు తమ సత్తా చాటాలని కొత్వాల అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి ఇటీవల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై గోబెల్స్ ప్రచారాలతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కొత్వాల కోరారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్ వారికి లేదని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, దేవీలాల్, మిరియాల కమలాకర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కొమ్మరాజు విజయ్, డిష్ నాగేశ్వరరావు, సామా వెంకట రెడ్డి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మస్నా శ్రీనివాస్, ఎస్‌కే బాషా, డప్పు రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, బీ మధు, షఫి, గణేష్, కొత్తపల్లి రవి, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆక్రమించిన సీసి రోడ్డు పరిష్కారానికి తీర్మానం

**అశ్వాపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ సిపిఐ సిపిఐ ఎంఎల్ నీడ్ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో అక్రమనకు గురైన సిసి రోడ్డుకు అఖిలపక్ష ఆధ్వర్యం లో బుధవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపల్లి గ్రామంలో బస్టాండ్ సెంటర్లో ఆనాటి కాలం నుండి ఇరువైపులా సిసి రోడ్లు ఉండటంతో అక్రమంగా ఆక్రమించుకొని కట్టడాలు కట్టడంతో పాటు డ్రైనేజీ ని కూడా మూసివేయడంతో దీనికి పరిష్కారంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులు కలుపుకొని పరిష్కరించేందుకు మళ్లీ సిసి రోడ్లను పునరుద్ధించేందుకు తీర్మానం చేయడం జరిగిందని వారన్నారు . కానీ అఖిలపక్షం అంటే అన్ని పార్టీల వారిని కలుపుకొని సమావేశం ఏర్పాటు చేయాలని కేవలం ఒకటి రెండు పార్టీలను కోని చేస్తే అఖిలపక్షం కాదని అన్నారు. ఇప్పటికైనా అన్ని పార్టీలు కలిసి ఆకిలపక్షం ఆధ్వర్యంలో అక్రమణకు గురైన రోడ్లను పట్టా భూములు ఉన్నప్పటికీ ఈ కొత్తగా ఏర్పాటుచేసిన సిసి రోడ్లు కావని ఆనాటి పురాతన కాలం నుండి ఉన్నటువంటి రోడ్లేనని ప్రజా అవసరాల కోసం అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అకిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్థాయి శారీరక దృఢత్వాన్ని ఇస్తాయి: డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ

**- క్రీడా పాఠశాల ప్రవేశాల ఎంపికలు పారదర్శకంగా జరిగాయి**

**- క్రీడా ఎంపికలను జండా ఊపి ప్రారంభించిన ఐటిడిఎ డిడి**



**పాల్వంచ రూరల్, మార్చి 26 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులకు బుధవారం నాడు పలు అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు 110 మంది విద్యార్థులు బ్యాటరీ టెస్ట్ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 800 మీటర్ల పరుగు పందెం, మెడిసిన్ బాల్,విద్యార్థి బరువు ఎత్తు, హై జంప్ అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ టి డబ్ల్యు మణెమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండి, జాతీయస్థాయిలో ఆడేవిధంగా తయారు కావాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని శారీరక దృఢత్వాన్ని పెంచుతుందని దీనివల్ల ఏకాగ్రత పెరిగి చదువులో రాణిస్తారని డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ అన్నారు. ప్రతి తల్లి తండ్రి తమ బిడ్డ భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధి కోసం విషయాలని ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు మాట్లాడుతూ.. నూతనంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేరే విద్యార్థులకు 9 అంశాలలో బ్యాటరీ ట్రస్ట్ ట్రాన్స్పరెంట్ గా నిర్వహించామని అన్నారు.రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడిన విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని స్పోర్ట్స్ ఆఫీసర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటీడీఓ చంద్ర మోహన్,స్పెషల్ ఆఫీసర్ మధుకర్, స్పోర్ట్ ఆఫీసర్ గోపాల్ రావు, ఎఎస్ఓలు వెంకట నారాయణ, రాంబాబు,నాగేశ్వర రావు, పీడీ లు బాలసుబ్రహ్మణ్యం,నగేష్,అన్నం వెంకటేశ్వర్లు, రామారావు, రాంబాబు, యం.వేంకటేశ్వర్లు, బి.రాంబాబు, మోతీలాల్, పిఈటి లు అంజయ్య, మహేష్ బాబు,కె.వేంకటేశ్వర్లు, కృష్ణారావు, ఈ.అశోక్, జి.రవి, వీరభద్రం,బి.రవి, బయమ్మా, కోచెస్ నాగరాజు,మారెప్ప,ప్రసాద్, వాసు , కిన్నెరసాని పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం, వార్డెన్ శంకర్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలోని ఫేమస్ బేక్స్ కేక్ హౌస్‌లో అహార భద్రతా లోపం

**పాల్వంచ క్రైం, మార్చి 26 - ప్రభాతవార్త:**




పట్టణంలోని ప్రముఖ ఫేమస్ బేక్స్ కేక్ హౌస్‌లో కస్టమర్‌కు తీవ్ర అసంతృప్తి కలిగింది. అతను ఆర్డర్ చేసిన చికెన్ కార్న్లో పురుగు కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు.కస్టమర్ తక్షణమే దీనిని బేకరీ నిర్వాహకులకు తెలియజేశాడు. అయితే, షాపు సిబ్బంది తగిన విధంగా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అదేవిధంగా, డిస్ట్రిబ్యూటర్‌కి సమాచారాన్ని చేరవేసినప్పటికీ, అతనివద్ద నుంచి కూడా సానుకూల స్పందన రాలేదని బాధితుడు తెలిపాడు.బాధితుడు వెంటనే వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ వారిని సంప్రదించగా వారు బేకరీ కి వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగా నిర్లక్ష్య సమాధానమే వచ్చింది వెంటనే వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ వారు కన్స్యూమర్ కోర్టులో కేసు వేశారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆహార భద్రతా అధికారుల దృష్టికి ఇది తీసుకెళ్లాలని కోరుతున్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉండే ఇలాంటి సంఘటనలు పట్టించుకోకపోతే ప్రజారోగ్యంపై ప్రమాదకర ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.కూత వేటు దూరంలో కలెక్టరేట్ ఆఫీసు ఉన్నా భయం లేకుండా నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఫేమస్ బేక్స్ అండ్ కేక్ హౌస్ అదేవిధంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు కు షాపు నిర్వాహకులు "అంతో ఇంతో ముట్ట చెపుతాం" అంటూ తల పొగరుగా సమాధానం ఇచ్చినట్లు సమాచారం. వ్యాపార లాబీల ప్రభావం ఉందా? నిబంధనలు అమలు కావా? అనే ప్రశ్నలు ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి. అధికారుల తదుపరి చర్యలు ఏంటో వేచిచూడాలి.అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్

**పాల్వంచ, మార్చి 26 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నివాసి కోళ్ల పూడి ప్రవీణ్‌కుమార్ మరలా బహుజన్ సమాజ్ పార్టీకి పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ చేతుల మీదగా నియామక పత్రం తీసుకోవడం జరిగినది. తనపై నమ్మకంతో మరోసారి పట్టణ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి మడకం ప్రసాద్ దొర, జిల్లా సెక్రెటరీ కొండా చరణ్‌లకు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణన్న, కోశాధికారి పీక మల్లికార్జున్‌లకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, మార్చి 26 - ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణంలో బుధవారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల పాల్గొన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో సువ్వారపు వెంకటేశ్వరరావు సతీమణి మృతి చెందగా కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకావాగు నివాసి భట్టు రాందాస్ కుమారుని దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, రమణమూర్తి నాయుడు ( డిష్ నాయుడు), భట్టు మురళి, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, భట్టు వీరు, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలి

## - మండలాల్లో మర్కుఫైడ్ కేంద్రాలను ప్రారంభించాలి

## - తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన వైనం

**చింతకాని ప్రభాతవార్త మార్చి 26 :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలని సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక నెరవేర్చలేని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత . ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయకపోగా గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసి పోయిందని సంపద సృష్టించి ప్రజలకు పెంచాలి అంటే నిధులు సరిపోవటం లేదని కేసీఆర్ చేసిన అప్పులే తీర్చడానికి వచ్చిన నిధులు సరిపోతున్నాయని కలబోలు కబుర్లు చెబుతు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ నేటి వరకు కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు అధికారంలోకి రాగానే వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని తప్పుడు వాగ్దానాలు చేశారన్నారు అంతే కాకుండా ఐదు ఎకరాల లోపల రైతు భరోసా ఎకరానికి 10,000 వేస్తామన్నారు నేటి వరకు కూడా అది మొదలుపెట్టలేకపోవడం, మహిళలకు 2500,నిరుద్యోగుల భృతి, ఉపాదా మీ కూలీలకు 12500 ఏడాదికి. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక అబద్ధాలు చెప్పి అధికారం దక్కించుకున్న తర్వాత ఈ హామీలు నెరవేర్చకపోవడం రాష్ట్ర ప్రజల్ని మోసం చేసిందన్నారు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే మండల ,జిల్లా , రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు,



ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు అనంతరం చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజుకు 12 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు ఇందులో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరగా తాసిల్దార్ అనంతరాజు జాయింట్ కలెక్టర్కు తో చెరవానిలో మాట్లాడగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మునికుంట్ల సుబ్బారావు, వందనం మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు రాఘవరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, మండల కమిటీ సభ్యులు మద్దిని బసవయ్య మడిపల్లి కిరణ్ బాబు నాన్నక కృష్ణమూర్తి గడ్డం రమణ లింగం కోటేశ్వరరావ మాదినేని రవి ,నక్కన బోయిన శాంతారావు ఆ గ్రామాల కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్ల పుడితే ఆదరిద్దాం..

## - ఆడపిల్లని సంరక్షించుకునే బాధ్యత మనందరిదీ...

## - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో డిపిఓ

**చింతకాని ప్రభాతవార్త మార్చి 26 :**

సమాజంలో ఎవరికైనా సరే ఏ కులమైనా ,మతమైనా, ఆడపిల్ల పుడితే ఆదరిద్దామని ప్రతి ఒక్కళ్ళు మన ఇంటి మహాలక్ష్మి గా గౌరవించి చదివించాలని ..సమాజంలో గుర్తింపు పొందేలా చూడాలని ఖమ్మం జిల్లా డిపిఓ ఆశలత తెలిపారు. మండల పరిధిలో కోదుమూరు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా 20 03 2025 జన్మించిన బాలిక తల్లిదండ్రులు బంధువులను బుధవారం సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిపిఓ ఆశలతో మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్ల పుడితే కడుపులోనే చంపేస్తున్న పరిస్థితులు మనం ఎన్నో చూశామన్నారు. ఆడది లేనిది సృష్టి లేదని అలాంటి ఆడపిల్లను మనం భారంగా చూస్తే ఈ భూమి మీద మానవ జీవనం మనుగడలో కలిసిపోతుందన్నారు. భూమి మీద మనుషులు ఎవరు కనిపించరన్నారు. ఒకప్పుడు ఈ భూమి మీద మనుషులు ఉండేవారట అనే



విధంగా చెప్పుకునేలా ఈ భూమండలం తయారయిద్దని ఆడదాని అంతం చేయాలని చూసిన ప్రతి ఒక్కరికి కూడా పుట్టగతులు ఉండబోవు అని ఆమె తెలిపారు. సమాజంలో స్త్రీని గౌరవించి దేవతలాగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ శివమ్మ, ఈ ఓ ఆర్ డి పర్వీన్, సూపర్వైజర్లు టి విజయలక్ష్మి ,పద్మావతి పల్లె దవాఖాన వైద్యులు వి వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు ఏఎన్ఎం పద్మావతి పంచాయతీ కార్యదర్శి ఆర్ రాజేష్ అంగనవాడి టీచర్ అచ్చబామ్మ ఆశా కార్యకర్తలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

## - గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు

## - సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ

**మధిర మార్చి 26 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించేలా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఏడీఈ అనురాధ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మాటూరు, వంగవీడు గ్రామాలలో 25 కెవి కెపాసిటీ కలిగిన నూతన విద్యుత్ ట్రాన్స్ ఫారంలను బుధవారం మధిర ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నువ్వు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేది కదా ప్రత్యేకమైన చర్యలు పేపడుతున్నదని ఈ క్రమంలో సమస్యలు ఇచ్చిన వెంటనే తక్షణమే పరిష్కరించే దిశగా ప్రత్యేకంగా మొబైల్ వాహనాలను ఏర్పాటు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతున్నదని అలాగే లో వోల్టేజ్ సమస్య రాకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు



ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని ఏడీఈ అనురాధ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రస్తుత విద్యుత్ డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని రానున్న వేసవిలో గ్రామాలలో లోవోల్టేజ్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నూతన విద్యుత్ ట్రాన్స్ఫారములను ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైధిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ, ఏఎల్ఎం లు బాబు సాహెబ్, నాగరాజు, జ్వాలా కృష్ణ లతోపాటు రెండు గ్రామాల ప్రజలు పాల్గొని నూతన విద్యుత్ ట్రాన్స్ఫారముల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్ఆర్ఎస్ స్కీము పై డిటిసిపిఓ అవగాహన సదస్సు

**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ స్కీం పై క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలపై డిటిసిపిఓ గ్రామపంచాయతీ సెక్రటరీ లకు ఇటీవల వచ్చిన లేటెస్ట్ అప్డేట్ గురించి క్షేత్రస్థాయిలో వచ్చే డౌట్స్ను నివృత్తి చేయడం అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ 1 2, ఎంపీ ఓ 8 బోనకల్, చిరునమల, రావినూతల, జానకిపురం, ముష్టికుంట్ల, సీతానగరం, పెద్ద బీరవల్లి, కలకోట గ్రామ పంచాయతీల సెక్రెటరీ పాల్గొన్నారు.




# ఎంపీ రామ సహాయం చొరవతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణ

**బోనకల్, ప్రభాతవార్త:**



ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ బోనకల్లు మండలం గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు భాగం శ్రీలక్ష్మికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు, భాగం నాగేశ్వరరావు వట్టుకొమ్మ శ్రీనివాస్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు చల్లా రామకృష్ణారెడ్డి,మొగిలిచర్ల సైదులు, ఎయిర్టెల్ నరసింహారావు ఖమ్మంపాటి రమేష్, సిహెచ్ విప్లవ కుమార్ పటేల్, జంగిపల్లి ప్రసాద్, కానుగుల రాధాకృష్ణ, దుర్గ, రామకృష్ణ తిరుమలరెడ్డి, రామకృష్ణ రెడ్డి, చింతమళ్ళ గురుమూర్తి, ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

## - మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్

**మధిర మార్చి 26 ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తును అందుకోగలరని మండల విద్యాశాఖ అధికారి వై .ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగవరప్పాడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం. సంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నతి స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా మాటూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దిబీ.శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ చక్కగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల హెచ్ఎం పురం. సంగారావు మాట్లాడుతూ ఏడు తరగతులు ఇదే పాఠశాలలో చదువుకొని బయటకు వెళ్తున్న విద్యార్థులు చదువు మానకుండా ఉన్నతి చదువులు చదువుకొని మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల తోకా కృష్ణయ్య,దిబీ.జు రవికుమార్ దీ. లింగయ్య ,విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తాం.!**

**-ఐపీఎల్ బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్లు జోలికి వెళ్లకండి**

**-వాహనాలకు పత్రాలు తప్పనిసరి**

**-ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రబాను**



**టేకులపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి సిఐ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మండల కేంద్రంలోని బీ.కాలని తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్ ) ని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు డీఎస్పీ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు.పోలీసులను ఫోన్ చేసాం మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు.పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు.మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమోంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు.ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి,మాదకద్రవ్యాలంపై టేకులపల్లి సీఐ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుపోతుందని సిఐ తాటిపాముల సురేష్ అన్నారు.గ్రామాల్లో గంజాయి సాగుకు పాల్పడినా,రవాణా చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలురద్దవుతాయన్నారు.మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువతడ్రగ్స్ కుఅలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.యువత ఎక్కువమంది మత్తుపానీయా లకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు వదులుకుంటు న్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. స్పెషల్ డాగ్స్ స్క్వాడ్ తో అనుమానం నోట్లు ప్రదేశాలను మొత్తాన్ని తనిఖీ నిర్వహించారు. గంజాయి రవాణా విక్రయాలు, గాంజాయిని వాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితోపాటు, మత్తు కలిగించే కొన్ని గ్లాసులను అతికించే గమ్ము సైతం వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సీఐ తెలిపారు.

ఐపీఎల్ బెట్టింగ్లు,ఆన్లైన్ గేముల జోలికి వెళ్లొద్దు అని ఎస్ఐ పోగుల సురేష్ అన్నారు. అయిన మాట్లాడుతూ ఐపీఎల్ సీజన్ మొదలు కావడంతో దేశమంతా క్రికెట్ అభిమానులు ఊగిపోతున్నారు.సాయంత్రం అయిందంటే చాలు టీవీలకు అతుక్కుపోతున్నారు. అభిమాన ఆటగాడు ఫోర్లు, సిక్సులు బాదితే కేరింతలు కొడుతున్నారు. జట్టు గెలిస్తే సంబరాలు చేసుకుంటున్నారు. అభిమానుల సంబరాలు ఇలా ఉంటే, ఇంకో వైపు ఇదే అదునుగా రాష్ట్రంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. పట్టణాల్లో కాకుండా పల్లెల్లోకి కూడా ఈ విషసంస్కృతి పాకుతోంది. నిర్వాహకులు దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే బెట్టింగ్ పెట్టిన వారు గంటల వ్యవధిలో వేల నుంచి లక్షల రూపాయలను నష్టపోతున్నారు. ఈ ఊబిలో చిక్కుకున్న మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కల్గిస్తోంది. బెట్టింగ్ వలలో ప్రధానంగా యువత చిక్కుకుంటోంది. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్‌లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు. రుణయాప్‌లను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఇలా యువత ప్రాణాలు తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆందోళన కల్గిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ఈ యొక్క బెట్టింగ్లకు పాల్పడకుండా చూడాలని, అలాగే ఆన్లైన్ గేమ్లు ద్వారా రమ్మీ, లూడో, పబ్జి ఇలాంటి అనేక ఆన్లైన్ గేమ్లు ఫోన్లలో ఆడి లక్ష నుంచి కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారు అని ఎస్సై తెలిపారు.కార్డెన్ అండ్ సెర్చ్ లో 36 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో, ఒక టాటా ఏసీ పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని లేనియెడల ఈ వాహనాలను సీజ్ చేయబడుతుందని వారు తెలిపారు. వాహనాలను కొందరు వ్యక్తులు దొంగతనంగా పట్టణాల నుంచి గాని వేరే రాష్ట్రాల నుంచి గాని తీసుకొచ్చి అమాయకమైన ప్రజలకు అమ్ముతుంటున్నారు. లేక వాటిని కుదవ పెడుతున్నారు వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, సెకండ్ హ్యాండ్ వాహనాన్ని సరైన పత్రాలు ఉన్నాయా లేవని క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కొనుగోలు చేయాలని వారి వద్ద నుంచి కొన్నట్టుగా అగ్రిమెంట్ రాయించుకోవాలని, త్వరగా నేమ్ ట్రాన్స్ఫర్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడు ఎస్సై పి. శ్రీకాంత్, ఆర్ఎస్సై కిషన్, ఆళ్లపల్లి ఎస్సై రిత్విక్ పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో... బొమ్మనపల్లి విద్యార్థుల గళం

**టేకులపల్లి, మార్చి 26 – ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో కదంబ కార్యక్రమాన్ని ఇచ్చి తమ ప్రతిభను చాటిచెప్పారు. బుధవారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో తమ ప్రతిభను ప్రదర్శించే కార్యక్రమాన్ని ప్రదర్శించారు. పాటలు, గేయాలు, సామెతలు, కథలు, ఇంగ్లీష్ రైమ్స్, పొడుపు కథలు, నాటికల ప్రదర్శన ద్వారా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొమ్మనపల్లి చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులు ఈ అత్యుత్తమ ప్రతిభను



ఆకాశవాణిలో ద్వారా చాటిచెప్పారు. ఐదో తరగతి విద్యార్థిని డి. ఊహ అద్భుతంగా యాంకరింగ్ చేసింది. పాఠశాల హెచ్.ఎం, ఎం. జ్యోతిరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కదంబ కార్యక్రమంలో 23 మంది విద్యార్థులుపాల్గొని తమ గళాన్ని ఆకాశవాణి ద్వారా వినిపించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి కూడా భద్రాద్రి జిల్లాలో బాలమేళాపై ఆకాశవాణిలో సమీక్ష ప్రసంగం ఇచ్చారు.

# కొత్తగూడెంకు ఎర్త్ సైన్సెస్ మంజూరు చేయాలని సీఎంకు తుమ్మల వినతి

**- ఇప్పటికే పలుమార్లు వినతులు అందించిన మంత్రి**

**- భవిష్యత్తులో జాతీయ స్థాయి కార్యకలాపాలు**

**- యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం హామీ**

**కొత్తగూడెం, మార్చి 26 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో మంత్రి తుమ్మల కలిసి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే అత్యున్నత కళాశాల అని యూనివర్సిటీగా మారిస్తే అత్యంత ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 400 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల ఉందని 800 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మారిస్తే వేలాదిమంది శాస్త్రవేత్తలను తయారు చేయవచ్చు అన్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయంగా రూపాంతరం చెందితే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు రాష్ట్రానికి దేశానికి ఖ్యాతిని తెచ్చిపెడుతుందన్నారు. ఎర్త్ సైన్సెస్ కు చెందిన వివిధ కోర్సులను అమలు చేస్తే పలు అంశాలలో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందన్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు పర్యావరణహితం కోసం, శాస్త్రవేత్తలను తయారు చేయడం కోసం యూనివర్సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. దీంతో మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి ఉద్యోగం...... మైనింగ్ కళాశాలను యూనివర్సిటీగా మారిస్తే వేలాదిమంది విద్యార్థులు శాస్త్రవేత్తలు గాను పలువురికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే వీలు ఉంటుందని రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు అన్నారు.

# మాకు న్యాయం చేయండి సారూ.!

**- టేకులపల్లి ఎస్సైకి ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**టేకులపల్లి, మార్చి 26 – ప్రభాతవార్త:**

మండలంలోని దాసుతండాలోనివాసం ఉంటున్న బానోత్ లక్ష్మీ తమకు న్యాయం చేయాలంటూ టేకులపల్లి ఎస్సైకి ఫిర్యాదు చేశారు. గత 20 రోజుల క్రితం దాసుతండా నుంచి తన అత్త బానోత్ సోంటి టేకులపల్లిలోని ఆర్కే నెట్ సెంటర్‌కు వెళ్లి పింఛన్ డబ్బులు తీసుకొని తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తి అతివేగంగా వచ్చి తన అత్తను ఢీ కొట్టాడు. ఆ సమయంలో రేగులతండాకు చెందిన తేజావత్ బిచ్చు అనే వ్యక్తి సంఘటనను చూసి ఆ విషయాన్ని తనకు చెప్పకుండా సదరు ద్విచక్ర వాహనదారుడి నుంచి డబ్బులు తీసుకొని అతన్ని పంపించేశాడు. ఈ నెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు తన అత్తను ఇంటి వద్ద ఉంచి తాను కొత్తగూడెం పనిమీద వెళ్లానని, తిరిగి ఇంటికి వచ్చి చూడగా తన అత్త ఒంటిపై ఉన్న 30 తులాలు వెండి, ముక్కు పుడక, ఇంట్లో పెట్టెలో ఉన్న లక్ష నగదు తీసుకెళ్లిపోయారు. అయితే మంగళవారం నాడు ఓ ప్రైవేట్ వాహనం తీసుకొచ్చి బిచ్చు అనే వ్యక్తి తన అత్తను తీసుకెళ్లిపోయాడని, ఇదేమిటని అడిగితే తనతో గొడవ పడి దుర్భాషలాడుతూ చంపుతానని బెదిరించాడని, తనకు న్యాయం చేయాలని, తన ఇంట్లో నుంచి కాజేసిన సొమ్మును తనకు ఇప్పించాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మేజర్ పంచాయతీ వేలం పాటలో బినామీలదే హవా..

అంతా రింగయ్యారు

భారీగా పెరిగే ఆదాయానికి గండికొట్టారు

అధికారుల కనుసగన్నల్లోనే అంతా..

ఎవరివాటా వారిదే..?

ప్రతి ఏడాది ఇదే తంతు

మామూళ్లమత్తు షరామామూలే

ప్రేక్షక పాత్ర వహించిన అధికారులు

తాలాపాపం తిలాపిరికెడు..



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

**చర్ల : మార్చి 26,(ప్రభాతవార్త)**

మేజర్ పంచాయతీలో ప్రతి ఏడాది జరిగే వేలంపాటల్లో అవినీతి రాజ్యమేలుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజర పంచాయితీ సంత తర్వాత అతిపెద్ద సంత చర్ల మార్కెట్ చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి ఆనుకొని ఉండటంతో ఆ ప్రాంతం నుండి వేలాది మంది ఆదివాసీలు ప్రతి నిత్యం ఈ ప్రాంతానికి వచ్చి తమకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ప్రతి ఆదివారం జరిగే వారపు సంత కోటి రూపాయలకు పైగా వ్యాపారం నడుస్తుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన సంతమార్కట్ పై బినామీల కన్నుపడింది. ప్రతి ఏడాది సంత వేలం నిర్వహించే పశువుల సంత మార్కెట్ ఆసీల్ జంతువధ పంచాయితీ కాంప్లెక్స్ రూమ్ ల అద్దెరూపంలో మేజర్ పంచాయతీకి ఏడాదికి కోటి రూపాయలపైనే ఆదాయం సమకూరుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మేజర్ పంచాయతీ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు.

**మేజర్‌లో బినామీలదే హవా..**

మేజర్ పంచాయతీ ప్రతి సంవత్సరం జరిగే వేలంపాటలో బినామీలు రాజ్యమేలుతున్నారు. పంచాయతీ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. పంచాయతీ పాటల సందర్భంలో బినామీలు పాటదారులను ఒక చోట కలిపి పంచాయతీ పాటలు పెరగకుండా అడ్డుపడుతున్నారు. పంచాయతీ అధికారులు గత సంవత్సరం కొద్దోగొప్పో పాట పెరగడంతో పాటను రింగైన వారికి కట్టబెడుతున్నారని అరోపనలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా మార్కెట్ ఆసీల్ పశువుల సంత పంచాయతీ కాంప్లెక్స్ పాటల్లో పంచాయితీ ఆదాయం రాకుండా అడ్డుతగులుతున్నారు. గత ఏడాది పశువుల సంత 24 లక్షల 80 వేలకు రూపాయలకు ఓ గిరిజనుడు పాట దక్కించుకోగా ఈ ఏడాది 30 లక్షల యాభై వేలకు వేలం దక్కించుకున్నాడు. గత ఏడాది పాటదారుడు సుమారు ఎనిమిది లక్షల రూపాయలు బకాయి ఉన్నట్లు పంచాయతీ సెక్రటరీ తెలిపారు. పశువుల పాటదారుడి నుండి పాటలో డెబ్బైఐదు శాతం పంచాయితీ చెల్లించాల్సి ఉన్న నేటి పాట సమయానికి బకాయి చెల్లించక పోవడం గమనార్హం. పశువుల వేలంపాటలో నష్టం రావడంతో నగదును కట్టనట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో పాటదారుడు కోర్టును అశ్రయించినట్లు సమాచారం నేటి వేలంపాటలో పాటలో డెబ్బై శాతం మూడురోజుల వ్యవధిలో చెల్లించాల్సి ఉంది. లేనియెడల రెండవ పాటదారుడికి అట్టి పాటను పంచాయతీ ఇక్కడే పెద్ద తతంగం నడుస్తున్నట్లు వినికిడి పాటదారుడి నుండి పాడిన మొత్తంలో డెబ్బై ఐదు శాతం నగదు రూపంలో తీసుకోవాలి కాని పంచాయతీ అధికారులు అట్టి నగదు తీసుకోకుండా చెక్కుల రూపంలో తీసుకోవడం వలన పాట పూర్తి అయినా పాడిన పాటలో లాభాలు అర్జించినా పంచాయతీ నగదు చెల్లించకుండా దాటవేత దోరణి ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది. మేజర్ పంచాయతీ కి ప్రధాన ఆదాయం అయిన సంత పాటలో బినామీ దారుల పెత్తనం రోజురోజుకు ఎక్కువ అవడం పాటదారుల పట్ల పంచాయితీ అధికారుల ఉదాసీనత కారణంగా ఒక్కరోజులోనే పశువుల సంత వేలం కానిచ్చారు. గత ఏడాది కంటే 5 లక్షలు మాత్రమే పాట పెరడంతో పాట అప్పచెప్పేసారు పంచాయితీ అధికారులు. పశువుల సంత పాట మరింత పెరిగే అవకాశం ఉన్న బినామీ దారులు రింగై అధికారులను ఒప్పించడంతో తేల్చేసారు. ఈ వ్యవహారంలో మండల స్థాయి ఉన్నతాధికారులు పంచాయతీ అధికారికి అమ్యామ్యాలు ముట్టచెప్పినట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి. దీని వలన మేజర్ ఆదాయానికి కొత పడుతున్నట్లు పంచాయతీ ప్రజలు అరోపిస్తున్నారు. సంత వేలం పాటల సమయంలో జరుగుతున్న అక్రమాలపై పంచాయితీ ఉన్నతాధికారులు విచారించి పాట దారుల నుండి సరైన సమయంలో పాడిన సొమ్ములను రాబట్టి పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని మేజర్ ప్రజలు కొరుతున్నారు.

# మీనాక్షిని కలిసిన జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు

నామినేటెడ్ పదవులపై చర్చ

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి కి విన్నపాలు

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా వచ్చిన మీనాక్షి నటరాజన్ ఆ పార్టీ నాయకుల్లో ఒక విధమైన భక్తి భయం కలిగేలా చేశారని ప్రచారం ఉంది. అత్యంత సాదాసీదాగా ఉండే ఆమె కాంగ్రెస్ పార్టీలో కష్టపడి నిజంగా పనిచేసే కార్యకర్తలను, నాయకులను మాత్రమే గుర్తిస్తారని పేరు కూడా ఉంది. దీంతో పార్టీ కోసం కష్టపడి నిజాయితీగా పని చేసే కాంగ్రెస్ నాయకులు ఆమెను ప్రత్యేకంగా కలుసుకుంటున్నారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ తో పాటు మరికొందరు నాయకులు మీనాక్షి



నటరాజన్ను ఢిల్లీలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము పార్టీ అధికారంలో లేనప్పుడు ఖమ్మం నగరం తో పాటు జిల్లాలో కాంగ్రెస్ ను నిలబెట్టేందుకు తాము చేసిన కృషి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహించిన అనేక ఆందోళన కార్యక్రమాల గురించి ఆమెకు వివరించినట్లు సమాచారం. ఉగాదికి రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ చేసేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మరికొన్ని కీలకమైన నామినేటెడ్ పదవులు కూడా భర్తీ చేసే అవకాశం ఉంది. ఖమ్మం అసెంబ్లీ టికెట్ ఆశించిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ జావేద్ కు ఆ టిక్కెట్ దక్కకపోగా ఎమ్మెల్సీ అయిన దక్కుతుందని ఆశించిన ఆయనకు నిరాశే మిగిలింది. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు సైతం కీలకమైన నామినేటెడ్ పదవి వస్తుందని పార్టీ వర్గాల ఆశిస్తున్నప్పటికీ ఇంకా దానిపై స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ పటిష్టత కోసం నాయకులుగా తాము చేస్తున్న కృషిని వివరిస్తూనే నామినేటెడ్ పదవులను అన్ని అర్హతలు ఉన్న తమకు ఇంకా అర్హులైన నాయకులకు కేటాయించాలని ఆమెకు విన్నవించుకున్నట్లు తెలిసింది. ఖమ్మం జిల్లాలో పార్టీని నిలబెట్టడం కోసం పటిష్టంగా అనేక వేరే ప్రయాసలకు తట్టుకొని కేసులకు తట్టుకొని పనిచేసిన నాయకులకు గుర్తింపుని ఇవ్వాలని వారు ఆమెను కోరినట్లు తెలిసింది. కాగా నాయకుల సూచనలు విన్నపాలపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. మొత్తం మీద జిల్లా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ దాకా వెళ్లి ఇంచార్జి మేడం ను కలవడం విశేషంగా చెప్పవచ్చు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## ఖమ్మం పట్టణ ప్రజలకు-ఆస్తిపన్ను బకాయిలపై 90శాతం వడ్డీ రాయితీ

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైం సెటిల్‌మెంట్ పథకంలో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి పన్ను బకాయిలపై 90!! వడ్డీ రాయితీను అందించడానికి నిర్ణయం తీసుకుంది. ఈ రాయితీ 3103 2025 లోపు చెల్లించిన వారికి మాత్రమే వర్తించనుంది. అందువల్ల, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ల ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇంటి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించగలరు. ఈ సౌకర్యం అందించేందుకు ప్రత్యేక పన్ను వసూళ్ల కౌంటర్లు డివిజన్లలో ఏర్పాటు చేయబడినాయి. పన్ను బకాయిదారులు తమ డివిజన్‌కు సంబంధించిన బిల్ కలెక్టర్‌కి లేదా మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో పన్ను చెల్లించవచ్చు. బిల్ కలెక్టర్లు తమ డివిజన్ పరిధిలోని పన్ను బకాయిదారులను సంప్రదించి, ఈ వడ్డీ రాయితీ గురించి అవగాహన కల్పించి, వారితో పన్ను చెల్లింపును పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారు ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, రెడ్ నోటీసులు అందుకున్న బకాయిదారులు కూడా ఈ వడ్డీ రాయితీని పొందే అవకాశం ఉంది. అయితే, 31వ తేదీ తర్వాత ఈ అవకాశం ముగియడంతో పాటు, మొత్తం పెనాల్టీతోనే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కావున, రెడ్ నోటీస్ అందుకున్న బకాయిదారులు వెంటనే తమ ఇంటి పన్నును చెల్లించుకొని ఈ 90శాతం వడ్డీ రాయితీని వినియోగించుకోవాలని ఖమ్మం కమిషనర్ అభిషేక అగస్త్య నగర్ ప్రజలను కోరారు.

## తొమ్మిది మంది మావోయిస్టుల లొంగుబాటు

రూ. 26 లక్షల రివార్డు

**చర్ల : మార్చి 26, (ప్రభాతవార్త)**



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో 9, మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లొంగుబాటుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ వెల్లడించారు. బస్తర్ దండకారణ్యంలో మావోయిస్టు వ్యతిరేఖ ప్రచారంలో భద్రతా బలగాలు విజయం సాధిస్తున్నాయని ఈ క్రమంలో లొంగుబాట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అబివృద్ధి పట్ల ప్రజలజ ఆకర్షితులౌతున్నారని అన్నారని అన్నారు. లొంగిపొయిన వారిని తగిన పునరావాసం కల్పిస్తామని వారిపై ఉన్న 26 లక్షల రివార్డు అందజేస్తామన్నారు.

## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో స్పెషలిస్టులు నియామకం పట్ల హర్షం

### - పినపాక ఎమ్మెల్యే పాయంకు ప్రత్యేక కృతజ్ఞతలు

### -మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి26 ః

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతనంగా ఏడుగురు స్పెషలిస్టులను ప్రభుత్వం నియమించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి నూతనంగా ఆస్పత్రిలో బాధ్యతలు చేపట్టిన వైద్యులు డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాక ఏజెన్సీలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేసేందుకు ప్రత్యేక చొరవతో అవసరమైన అన్నిరకాల చర్యలను పినపాక ఎమ్మెల్యే పాయం చేపడుతున్నట్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి కొత్తశోభను తీసుకొచ్చేవిధంగా కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆస్పత్రిలో నూతనంగా గైనకాలజిస్ట్-2, అనస్తాలజిస్ట్-2, పిల్లల వైద్యులు-1, ఎండీ జనరల్ మెడిషన్-1



రేడియాలజిస్ట్-1లు కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు, ఇందుకు స్థానిక ఎమ్మెల్యే పాయం ఎంతో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలందించడం కోసం వైద్యశాలలో 13 మంది వైద్యులు అందుబాటులో ఉన్నారని ఈ ప్రాంత ప్రజలు ఆస్పత్రిలో వైద్యసేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివసైదులు, కూచిపూడి బాబు,గాండ్ల సురేష్, బల్లెం సురేష్, బర్ల శ్వేతన్, బొజ్జా త్రిమూర్తులు, పల్లపు నాగేశ్వరరావు, ఎండీ యాకూబ్ అలీ, తూపుడి శ్రీనివాస్,సురేందర్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## వాహనదారులు రోడ్డు భద్రత చర్యలు పాటించాలి

### - డీఎస్పీ రవీందర్ రెడ్డి



పినపాక ప్రభాత వార్త, మార్చి 26:

వాహనదారులు డ్రైవర్లు రోడ్డు భద్రత చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ట్రాఫిక్ అంతరాయం జరగకుండా, రోడ్డుకు ఇరువైపులా ఇతర వాహనాలకు అడ్డంగా వాహనాలు నిలపకు రాదని మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన బి టి పి ఎస్,అదేవిదంగా ఏడుళ్ల బయ్యారం కుదలిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన సందర్శించి పరిశీలించారు. అదేవిదంగా బొగ్గు రవాణా చేసే టిప్పర్లు,ఇసుక లారీలు రోడ్ కు ఇరువైపులా నిలిపి ఉంచి ప్రమాదాలకు కారణం కావద్దని, వాహనదారులు కచ్చితంగా రోడ్ భద్రతా నియమాలు పాటించాలని తెలిపారు.చెక్ పోస్ట్ ల వద్ద లారీలను తప్పనిసరిగా తనిఖీ చేస్తూ అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టాలని బిటిపిఎస్ అధికారులకు, ఏడుళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ కు సూచించారు. కార్యక్రమంలో ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా బీసీ లైజనింగ్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి26 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్ గ్రౌండ్‌మైన్ ఏజెంట్ పి.వీరభద్రరావు ఇటీవల ఏరియా బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియమితులైన సందర్భంగా ఏరియా బీసీ ఉద్యోగులు బుధవారం బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్ నందు కలిశారు. నూతనంగా నియమితులైన పి. వీరభద్రరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫ్యాన్ పోస్టుకు పరీక్ష



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి26 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఈఆర్ క్లబ్ నందు బుధవారం ఫ్యాన్ పోస్టుకు అంతర్గత ఉద్యోగులకు రాత పరీక్ష నిర్వహించారు. ఏరియాలో 4 పోస్టులకుగా 9మంది పరీక్షకు హాజరైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ఐఈడీ) కె. వెంకటరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో రెన్యూవల్ చేసి 12 నెలల వేతనాలు చెల్లించాలి

### -ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కృతజ్ఞతలు

### -జిల్లా గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు భుక్యా జబ్బర్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి26 ః

ప్రతి సంవత్సరం ఆటో రెన్యూవల్ చేసి గెస్ట్ లెక్చరర్లకు 12 నెలల వేతనం చెల్లించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులు భుక్యా జబ్బర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగిన గెస్ట్ లెక్చరర్ల సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా అసెంబ్లీలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రభుత్వం డిగ్రీ కళాశాలల్లో పనిచేసే గెస్టు లెక్చరర్ల సమస్యలను ప్రస్తావించడం పట్ల హర్షంవ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి 12 నెలల వేతనంఇవ్వడం లేదన్నారు. ప్రతి రోజు బయోమెట్రిక్ పద్దతిన జీతం చెల్లించడం జరుగుతుందని ఈ విధంగా చేయడం వల్ల గెస్టు లెక్చరర్లు ఎంతో నష్టపోతున్నారఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు బూర్గుల సతీష్, కె. శిరిష, ఎస్.నవీన్, పి. నవీన్,పి.శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 31 లోగా ఇంటిపన్నులు వసూలు చేయాలని ఆదేశించిన డిపివో



దమ్మపేట రూరల్, మార్చి26, ప్రభాతవార్త :

జిల్లాలో ఉన్న అన్ని గ్రామపంచాయితీలలో ఇంటిపన్నులు, బకాయిలు వసూలు చేసి ఈ నెల 31 లోగా జిల్లాలోని యస్టీవో లో మచేయాలని జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పనులను పర్యవేక్షించారు. రోజు వారీ కూలీలకు 300రూపాయలు గిట్టుబాటు ధర లభించాలంటే ఏ విధంగా , ఎంతసేపు వరకు పనిచేస్తే వస్తుందో అనే వివరాలను కూలీలకు తెలిపారు. తదనంతరం పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు పంచాయితీ పద్దులో నగదు జమలు చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడివో రవీంద్రరెడ్డి, ఎంపివో రామారావు,మందలపల్లి కార్యదర్శి గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

## వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహన



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి26 ః

మణుగూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జంపన సీతారామరాజు, జిల్లా నాయకులు ఐలయ్యలు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం ద్వారా జరిగే ప్రజలకు కలిగే లాభాలు తదితర అంశాలపైన అవగాన కల్పించారు. పరిపాలన సక్రమంగా ఉంటుందని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండా ప్రతిపక్షాలు ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు బోగే చందర్‌రావు,మీసాల దుర్గారావు, ముత్యాల వెంకటేశ్వర్లు, లింగపల్లి రమేష్, కుంజ రామకృష్ణ, ఈసాల వెంకటేశ్వర్లు, పట్టా భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు విస్తరించాలి

**ఇల్లందు టౌన్, మార్చి 26, ప్రభాతవార్త:**



సీతారామ ప్రాజెక్ట్ జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాకు విస్తరించాలని సిపిఐ యంఎల్ (న్యూడెమోక్రసి) రాష్ట్ర నాయకుడు అవునూరి మధు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోళ్ళపాడు చెరువును రిజర్వాయర్ గా, బయ్యారం చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చాలని కోరారు. 2016లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ టేకులపల్లి మండలంలోని రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ కోసం శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా టేకులపల్లి, గుండాల, ఆళ్ళపల్లి మండలాలు, బంగారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చి గార్ల, బయ్యారం, డోర్నకల్ లకు సాగునీరు అందించేందుకు ముందుగా డిజైన్ రూపొందించడం జరిగిందన్నారు. రోళ్ళపాడు రిజర్వాయర్ పూర్తి అయితే గంగారం, పాఖాల కొత్తగూడ తదితర ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణ క్రమంలో మొదటి డిజైన్ చేయబడిన 26 మండలాలలో 16 ఏజెన్సీ మండలాలు ఉన్నాయని, ప్రస్తుతం మారిన రిడిజైన్ మూలంగా 6,74,327 ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఇందులో 4,60,000 ఎకరాలు ఖమ్మం జిల్లా పరిధిలోనివేనని తెలిపారు. ఇందులో మూడు లక్షల ఎకరాలు నాగార్జునసాగర్ పాత ఐకట్టుకు సాగునీరు పంపిస్తున్నారని, భద్రాద్రి జిల్లాకు 2 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే విధంగా ప్లాన్ మార్చేసారని ఆరోపించారు. టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువును రిజర్వారీగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాచలం, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, ములుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా తక్షణమే పూర్తి చేయాలని, పాత డిజైన్లు మార్చి కొత్త డిజైన్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాలకు తీవ్ర నష్టం జరిగిందని, వెంటనే కొత్త డిజైన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, హార్జ్య, పొడుగు నరసింహారావు, కల్తీ వెంకటేశ్వర్లు, యండి. రాసుద్దీన్, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, సువర్ణపాక నాగేశ్వరరావు, సంతు తదితరులు పాల్గొన్నారు.

## జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జిగా ఖాజా..

**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**



సత్తుపల్లి సింగరేణి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జె.వి.ఆర్ ఓసి ఐఎన్టియుసి మైనింగ్ స్టాప్ ఇంచార్జిగా కాజా మొయినుద్దీన్ నియమిస్తూ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. సమిష్టి కృషితో ఉద్యోగులందరితో కలిసిమెలిసి ఉండి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మైనింగ్ స్టాప్ ఇంచార్జిగా నియమించుటకు సహకరించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , ఫిట్ సెక్రటరీ రామారావు మరియు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులకు , సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అని తెలియజేశారు.

## ఏరియాలో పర్యటించిన చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్

**ఇల్లందు, అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త :**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ .హెచ్. రామాంజనేయులు, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ ఎ. రాజు లు సందర్శించారు. ఇల్లందు ఏరియాలోని 39 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ నందు వార్షిక తనిఖిలో భాగంగా రావడం జరిగింది. సోలార్ పవర్ ప్లాంట్ లో పాటిస్తున్న భద్రత నియమాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్, ఫైల్స్ తనిఖి చేశారు. ఇన్ వర్టర్ రూమ్, బ్యాటరి రూమ్, స్వేచింగ్ యాడ్ ఇతర ప్రదేశాలను తనిఖీ చేసి సోలార్ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు. ఎల్లప్పుడూ విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ పనిలో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తతతో ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం (యస్టిపిసి) యస్.శ్రీనివాస్, (యస్.ఇ) సోలార్ ఎనర్జీ కేశవ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (ఏరియా వర్క్ షాప్) యం. నాగరాజు నాయక్, డివైఎస్ఈ (ఈ అండ్ యం) వీరా నాయక్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులా... కూలీలా..?

### - వంట పాత్రలు మోసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**టేకులపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:**



విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వంట పాత్రలు మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూలీలతో చేయించాల్సిన పనులు విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయులు , విద్యార్థులు వంట పాత్రలు మోయాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ , మండల పరిషత్ , జిల్లా పరిషత్, గిరిజన పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలను పంపిణీ చేసింది. ఇందులో భాగంగానే బుధవారం టేకులపల్లి మండలానికి వంట పాత్రలు వచ్చాయి. టేకులపల్లి మండలంలోని మొత్తం 68 పాఠశాలలకు వంట పాత్రలు మంజూరు కాగా మండల విద్యాశాఖ అధికారి జగన్ ఆధ్వర్యంలోపాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు వంట పాత్రలను అప్పగించారు. వంట పాత్రలను ప్రత్యేక వాహనాల్లో పాఠశాలలకు పంపించడం కానీ , మధ్యాహ్నం భోజన వర్కర్లను పిలిపించి వారికి అప్పగించడం కానీ చేస్తే బాగుండేది. ఉపాధ్యాయులే కూలీలుగా మారి వంట పాత్రలను మోసుకెళ్లి ద్విచక్ర వాహనాలపై , ఆటోలలో పెట్టుకొని వారి వారి పాఠశాలలకు తీసుకెళ్లారు. కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను సైతం తెచ్చుకుని వారి చేత కూడా వంట పాత్రలను మోయించారు . వంట పాత్రలతో పాటుగా ప్లేట్లు గ్లాసులు కూడా ఇస్తే బాగుండేదని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా స్కూలు నడుస్తున్న సమయంలో ఉపాధ్యాయులను పిలవడం వారికి వంటపాత్రలు అప్పగించడం సరైనది కాదని యుటిఎఫ్ జిల్లా నాయకుడు కిషోర్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రవీణ్ మృతి బాధాకరం

**ఇల్లందు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ చెందిన చర్చి ఫాదర్ పగడాల ప్రవీణ్ మృతి చాలా బాధకరమని జెసిఎఎస్ యం మినిస్ట్రీస్, బైరాకా ప్రార్థన మందిరం ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రత్న ప్రభు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ యాక్సిడెంట్ లో గాయాలు చూస్తే యాక్సిడెంట్ జరగలేదని, కావాలని కొందరు అతనిని హతమార్చినట్లుగా కనిపిస్తుందని ఆరోపించారు. ప్రవీణ్ అనుమానాస్పద మృతిగా ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాల లోని క్రైస్తవులందరూ భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవం గూర్చి పోరాడుతున్న ప్రవీణ్ ని దారుణంగా హత్య చేయడన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. దేశంలో క్రైస్తవ మందిరాలను కూల్చడం, బైబిల్ ను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని మతాలు కలిసి సహజీవనం చేయాలని కోరారు. ప్రవీణ్ పగడా లపోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా ముమ్మాటికి హత్యని తేలితే రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ సంఘాలు ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పాస్టర్లు సకినాల డేవిడ్ రాజ్, బి. జాన్ రాజ్, శాంతయ్య, యోబు, కల్తీ యోహాను, ఎం. అశోక్, యాదగిరి, వి. జాన్సన్, ఎస్. ఆనంద్ కుమార్, ఎం. సభస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయండి




**ఇల్లందు అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త:**

ఈనెల 28న ఇల్లెందులో జరుగు ఐఎఫ్టియు అనుబంధ మోటార్ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు,తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దీన్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లెందు సి హెచ్ పి లో కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులతో,బస్టాండ్ సెంటర్లో ఆటో కార్మికులతో ఏర్పాటుచేసిన ప్రచార మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడారు. మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,2019 మోటార్ వెహికల్ చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీప్రకారం ఆటో కార్మికులకు12వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,ఆటో మోటార్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు నాయకులు మోరె వెంకటేశ్వర్లు,పి.రమేష్,విజయ్,బాలు,రాజు ప్రశాంత్,వినోద్,భానోత్ రాజు,బి.శ్రీను, మేఘ్య,సాదిక్,నవీన్ పవన్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**దమ్మపేట రూరల్, మార్చి26, ప్రభాతవార్త :**



స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి జీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. బార్ అధ్యక్షులు అడ్వకేట్ మారం సతీష్ కుమార్ సివిల్ జడ్జి బి.భవాని చేత చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలంలో కోర్టుకు వచ్చే కక్షిదారులకు దాహార్తి తీర్చే విధంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ సభ్యులు సీనియర్ అడ్వకేట్ ఉడతనేని శ్రీనివాసరావు,గొంది మురళీమోహన్,శ్యాంసుధాకర్, కాలం సంధ్యారాణి,సంజయ్, అరుణకుమారి, బాలరాజు లు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనుల పర్యవేక్షణలో లోపాలు గుర్తింపు

- లక్ష 15 వేలు జరిమానా!
- ఒక లక్ష 21 వేలు రికవరీ
- పనితీరు మారకపోతే సిబ్బంది తొలగింపు
- అడిషనల్ పిడి డివిఓ

**కారేపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించి రెండు రోజులుగా నిర్వహించిన ప్రజా వేదికలో పర్యవేక్షణ లోపాలు సక్రమంగా లేని రికార్డుల నిర్వహణ ఇతర అంశాలపై సోషల్ ఆడిట్ బృందం అందజేసిన నివేదికల ఆధారంగా రెండు లక్షల 37 వేల రూపాయలకు పైగా రికవరీ చేయాలని అడిషనల్ పీడీ శ్రీనివాసరావు డివిఓ సక్రియలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో రెండు రోజులుగా నిర్వహించిన ప్రజా వేదిక బుధవారం ముగిసింది. 41 గ్రామ పంచాయతీలకు సంబంధించి మంగళవారం 33 పంచాయతీలు బుధవారం 8 పంచాయతీల ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక బృందం ఆడిట్ నివేదికలు ప్రజా వేదికలో సమర్పించారు. ఈజీఎస్ పనులకు సంబంధించి అడిషనల్ పీడీ డి వివో లు మాట్లాడుతూ సంబంధించి జరిమానా రికవరీలకు సంబంధించి రికార్డుల పునర్ పరిశీలన చేసి తిరిగి దాఖలా చేస్తే మినహాయింపులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సిబ్బంది పని తీరు మార్చుకోకపోతే విధుల నుండి తప్పిస్తామని తెలిపారు. అదేవిధంగా ఏడు రిజిస్టర్లు తప్పనిసరిగా రాయవలసి ఉంటుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు ప్రతినెల రోజుగారి దివస్ కు సంబంధించి అవగాహన అన్నారు. ఏ పని ఇస్తున్నాం ఎంతవరకు ఇస్తున్నాం రోజువారి వేతనం 300 రూపాయలు కూలీలకు వస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో వాటర్ నీడ ప్రథమ చికిత్స కిట్టు ఉండేలా ఫీల్డ్ సిబ్బంది ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పని జరిగే ప్రదేశాల్లో తప్పనిసరిగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా బాల కార్మికులు పనులకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అలాంటివి సిబ్బంది ప్రోత్సహించవద్దని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పని ఒకరి పేరు మీద మరొకరు పనిచేయవద్దని అలా చేస్తే రికవరీ అవుతాయని తెలిపారు. కూలీల మస్టర్ రోల్ కాల్ తప్పనిసరిగా అన్నారు. దీనివల్ల తప్పుడు హాజరును అరికట్టవచ్చు అన్నారు. పని జరిగే ప్రాంతాల్లో నేమ్ బోర్డులు తప్పనిసరిగా ఉంచాలని 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. పని లోకేషన్ చేయాలని ఒరిజినల్ మాస్టర్ సబ్మిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి డిమాండ్ నో డిమాండ్ల విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ తప్పిదం వల్లనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు పవన్ కుమార్,శాస్త్రి, ఏపీడి శ్రీదేవి,ఎంపీడీవో సురేందర్, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ క్వాలిటీ కంట్రోల్ అధికారి వీరయ్య,సిబ్బంది రమేష్ బాబు,గంగరాజు,రజిత,అజయ్ కుమార్,కోటేశ్వరరావు,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**అశ్వారావుపేట రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ మండల కేంద్రం అశ్వారావుపేటలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, బాలుర పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరు, కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీ కొన్న లారీ

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. పనులు చేస్తున్న నిర్వాహకులు గాని, ఆర్అండ్‌బి అధికారులు గాని నిత్యం రద్దీగా ఉండేప్రాంతంలో పనులు చేస్తున్నప్పుడు కనీస ప్రమాద నివారణ తీసుకోవాల్సి ఉండగా అటువంటివి ఏమీలేకుండా ఇక్కడ పనులు చేస్తున్నారు. దీంతో పలు వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం భద్రాచలం నుండి అశ్వారావుపేట వైపుగా వస్తున్న ఓ లారీ సెంట్రల్ లైటింగ్ కోసం తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన డివైడర్‌ను ఢీ కొనడంతో లారీ మరమ్మత్తులకు గురైంది. మలుపు ప్రాంతంలో ఉన్న ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని

**అశ్వారావుపేట రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు, మహిళ మండలి ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళ మండలి జిల్లా అధ్యక్షురాలు జాన్‌బీ మాట్లాడుతూ ప్రతీగ్రామంలో ప్రతీ బజార్‌కి 4చొప్పున బెల్టుషాపులు ఉండటం, అవి 24గంటలు అందుబాటులో ఉండటంతో యువత చిన్నవయస్సులోనే మద్యానికి బానిసై జీవితాలు పాడుచేసుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా స్పందన లేదని కావున తక్షణమే పై స్థాయి ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకుంటే మహిళ మండలి ఆధ్వర్యంలో బెల్టుషాపులను బద్దలు కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు తంబళ్ల రవి, వాసం పోలయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు కొలికపోగు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.






## యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి

**అశ్వారావుపేట రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:**



యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నారంవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో యూత్ అండ్ ఎకో క్లబ్‌లో భాగంగా జరిగిన అవగాహన సదస్సులో వక్తలు మాట్లాడుతూ ఆల్కహాల్ వద్దు- కుటుంబమే ముద్దు అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, డ్రగ్స్ వాడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ బడులు చదువులమ్మ గుడి అని, గ్రామ యువత గ్రామానికి చేయూత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ దర్శించుకున్నారు. బుధవారం అమ్మవారిని దర్శించుకున్న ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో తిరునాళ్ళు ప్రారంభం అవనున్న నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## ప్రభుత్వానికి గడ్డిపాటి సత్యం విజ్ఞప్తి

**దమ్మపేట, మార్చి 26 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యం బుధవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఉపయోగపడని పనులు చేసూ్త ప్రభుత్వ ధనం నష్టం జరుగుతుందన్నారు. దీంతో రైతులకు పనిచేయడానికి పనివాళ్ళు దొరకడం లేదన్నారు. ఈక్రమంలో ఉపాధిహామీ కూలీలతో రైతుల పొలాల్లో పనిచేయించడం ద్వారా ఉపాధిహామీ కూలీలకు డబ్బులు వస్తాయని, రైతులకు లాభం చేకూరుతుందన్నారు. లేదంటే రాబోవు రోజుల్లో రైతు వ్యవసాయం చేయలేడని కాబట్టి ప్రభుత్వం గ్రహించి ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే పనులు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రమశిక్షణ నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..

**- అధనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**కారేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :**



విద్యార్థుల విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పించడం ఉపాధ్యాయుల బాధ్యతేనని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లిలో గల సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు వంటగదులను పరిశీలించారు. వసతి గృహ భవనంలోకి వెళ్లి వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఆధారంగా మధ్యాహ్న భోజనం అమలవుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు షార్ట్ నిక్కర్లు వేసుకొని క్లాస్ రూమ్ కి రావడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణలో ఉంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని తెలిపారు. ఈ మధ్యకాలంలో డిప్యూటీ వార్డెన్ పై ఫోక్ షో కేసు నమోదైన విషయంపై ఆరా తీశారు. క్రమశిక్షణతో కష్టపడి చదువుతే లక్ష్యాన్ని సాధించవచ్చు అని అదనపు కలెక్టర్ శ్రీజ విద్యార్థులకు సూచించారు. మధ్యతరగతి నిరుపేద విద్యార్థులకు చదువే వజ్రాయుధం అని అన్నారు. తరగతి గదులలోకి వెళ్లిన అదనపు కలెక్టర్ విద్యార్థులు ధరించిన దుస్తులు, హెయిర్ కటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ బోధన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా, అంతరాయం, హై, లో వోల్టేజ్ సమస్యల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు ఆదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆమె విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు చదువే వజ్రాయుధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎం.పీ.ఓ రవీంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, నాగలక్ష్మి, హెచ్.ఎం. ఎం శ్రీనివాస్, ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29 నుండి కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో ఉగాది జాతర మహోత్సవం

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య, గోపాల్ రెడ్డికి ఆహ్వాన శుభ పత్రిక అందజేత**

**- కరపత్రాలు ఆవిష్కరణ**

**- జాతర మహోత్సవంను విజయవంతం చేయాలి**

**- కార్యనిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య**

**కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో ఈనెల 29 నుం డి 31వ, తేదీ వరకు దేవాదా య ధర్మాదాయ శాఖ ఆధ్వ ర్యంలో ఉగాది జాతర మహో త్స వం నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన ఆహ్వా న శుభ పత్రికలను ఇల్లందు ఎ మ్మెల్యే కోరం కనకయ్య, తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డికి దేవాదాయ శాఖ కార్యనిర్వా ణాధికారి నల్లమోతు శేషయ్య బుధవారం అందజేశారు. ఎ మ్మెల్యే కనకయ్య, గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆహ్వాన పత్రి కలను ఆవిష్కరించారు. 29న మంగళ తోరణములు, విగ్నేశ్వ రపూజ, మండపారాధన, కుం కుమ పూజ, 30న అమ్మవారికి అభిషేకములు, వాహన పూజ లు, విగ్నేశ్వర పూజ, కుంకుమ పూజ, 31న అమ్మవారికి ప్రత్యే క పూజలు, కలశం ఉద్వాసన, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహోత్స వం ను విజయవంతం చేయాలని కోరారు. మహోత్స వం ను పుర స్కరించుకొని అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు ఈవో శేష య్య తెలిపారు. ఈ కార్యక్రమం లో గింజల నరసింహారెడ్డి, మా జీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నా థరెడ్డి, అర్చక సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.





# మన పాప - మణిదీపం పథకాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**- ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

**- స్వీట్ బాక్స్‌లు అందజేత**

**- ఆడపిల్లలు పుట్టడంను అదృష్టంగా భావించాలి**

**కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :**





మన పాప మణిదీపం పథకాన్ని ఖమ్మం జిల్లా అదన పు కలెక్టర్ శ్రీజ కామేపల్లి మం డలం జాస్తిపల్లి గ్రామంలో బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదే శాల మేరకు ఆడపిల్లలు పుట్టిన ఇళ్లకు అధికారులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. స్వీ ట్ బాక్స్ లు అందజేశారు. ఆడపిల్ల జన్మించటం అదృష్టం గా భావించాలని కోరారు. ఈ సందర్భంగా శివరాత్రి నాగమ ణి సాయిరాం దంపతులకు, సాయిరాం తల్లిని సత్కరించా రు. బేటి బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బేటి జన్మోత్సవ్ కార్యక్రమాన్ని కలెక్టర్ జిల్లాలో మా ఇంటి మ ణిదీపం కార్యక్రమాన్ని వినూ త్నంగా, ప్రతిష్టాత్మకంగా ప్రారం భించినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో జిల్లా లో ప్రారంభమైనట్లు తెలిపారు. ఆడ శిశువు జన్మించిన దంప తులకు, ఇంటి పెద్దలను ఘనంగా సత్కరించి ప్రశంస పత్రం అందజేసి మిఠాయిని పంపిణీ చేయడం జరిగిందన్నా రు. ఆడబిడ్డలను మంచిగా చ దివించాలని, ధైర్యంగా పెంచా లని, ఉన్నతమైన స్థాయికి తీసుకురావాలని దంపతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం వి మధుసూదన్ రావు, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ. రవీందర్, ఎం పి ఓ పి. ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ నారపరాజు దయా మణి, సూపర్వైజర్ కృష్ణకు, ఏఎన్ఎం ఎస్. రమాదేవి , అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లిదండ్రులను సన్మానించిన మండల అధికారులు

**కారేపల్లి, మార్చి26 ప్రభాతవార్త :**




మణిదీపం కార్యక్రమంలో భాగంగా కూతురికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను మండల అధికారులు బుధవారం మండల అధికారులు సన్మానించారుఆడపిల్లలు ఇంటికి దీపమని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని, అలాంటి ఆడపిల్లలను ఎదగనిద్దాం చదవనిద్దామని మండల అధికారులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్వనాధపల్లి గ్రామంలో మణిదీపం కార్యక్రమంలో భాగంగా బడుగుల సావిత్రి, భర్త వినోద్ లను శాలువాకప్పి సత్కరించారు. కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశానుసారం ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి కలెక్టర్ ద్వారా పంపించినటువంటి స్వీట్ బాక్స్, శాలువాతో ఆ దపతులకు కప్పి సత్కరించి, ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఆడపిల్లలను చిన్న చూపు చూడకుండా ఆడ పిల్లలకు ప్రభుత్వ కల్పిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలు పొందుతూ ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్స హించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో కె. నవీన్ బాబు, మండల ప్రత్యేక అధికారి సింగరేణి, జి. సురెందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ సూపర్వైజర్, ఐ.సి.డి.యస్. అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి దైవభక్తి కలిగిన వారు హుండీ లెక్కింపులో పాల్గొనాలి

**- ఆలయ కార్య నిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు**

**కారేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:**



హుండీ లెక్కింపులు జరుపుటకు అమ్మవారి యందు భక్తిశ్రద్ధలు కలిగిన వారు కోట మైసమ్మ దేవస్థానమును సంప్రదించాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు తెలిపారు. మండల కేంద్రంలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయంలో ఆయన మాట్లాడుతూ.. అమ్మవారికి సమర్పించబడిన కానుకలు, మొక్కుబడుల హుండీలను గురువారం ఉదయం లెక్కిస్తారని, ఈ హుండీ లెక్కింపులు జరుపుటకు ఆసక్తి, దైవభక్తి కలిగిన వారు అదే రోజు ఉదయం 10 గంటల సమయంలో దేవాలయమునకు వచ్చి నియమ నిబంధనలు పాటిస్తూ, హుండీ లెక్కింపులో పాల్గొనాలని కోరారు.

## ఎట్టకేలకు సాకారమైన కల్లూరు ప్రజల కల

**- ఇకపై కల్లూరు మున్సిపాలిటీగా శాసనసభ సమావేశాల్లో ఆమోదం**

**- మండలిలో ఆమోదించాక గవర్నర్ సంతకమే తరువాయి**

**- 23,484 మంది జనాభాతో ఏర్పాటు**



**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త :**

కల్లూరును మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలని కోరుతున్న ప్రజల కల ఎట్టకేలకు సాకారమైంది. అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం కల్లూరు మున్సిపాలిటీకి సంబంధించి ముసాయిదాను మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టగా ఏకగ్రీవం గా ఆమోదించారు. దీంతో శాసన మండలిలోనూ ఆమోదించాక గవర్నర్ సంతకం పెడితే కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ కానుంది. ఇదే జరిగితే జిల్లాలో ఐదో మున్సిపాలిటీ ఏర్పాటవుతుంది. ఖమ్మం కార్పొరేషన్ కు తోడు మధిర, వైరా, సత్తుపల్లి మున్సిపాలిటీలు ఉండగా ఇటీవలే ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటైన విషయం విదితమే. డిసెంబర్ లో మంత్రి హామీ... గత ఏడాది డిసెంబర్ 21న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి శంకు స్థాపనకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ కల్లూరు ప్రజల చిరకాల కోరిక అయిన మున్సిపాలిటీ అంశాన్ని ప్రస్తావించగా.. త్వరలోనే కల సాకారమవుతుందని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి 3వ తేదీన పంచాయతీ ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మెజారిటీ ప్రజలు మున్సిపాలిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. దీంతో అసెంబ్లీలో ముసాయిదా ప్రవేశపెట్టగా ఆమోదం లభించింది. ఆ గ్రామాలు మళ్లీ ... పరిపాలనా సౌలభ్యం కోసం 2018లో కల్లూరు, ఖాన్ ఖాన్ పేట, శ్రీరామపురం, జీడీబీపల్లి మినహా కప్పలబంధం, తూర్పు లోకవరం, పడమర లోకవరం, కిష్ట య్యబంజర్, పుల్లయ్య బంజర, హనుమా తండా గ్రామాలను విడదీసి కొత్త పంచాయతీలుగా ఏర్పా టుచేశారు. కల్లూరు, శ్రీరామపురం, ఖాన్ ఖాన్ పేట, జీడీబీపల్లి గ్రామాల్లో 18,170 మంది జనాభా ఉండగా, సుమారు 13,500 మంది ఓటర్లు ఉంటారు. అయితే మున్సిపాలిటీ ఏర్పాటుకు కనీసం 20 వేల మంది జనాభా అవసరం కావడంతో పూర్వం విడిపో యిన ఆరు గ్రామాలే కాక వాచ్యా నాయక్ తండాను కూడా కలపనున్నాయి. దీంతో 23,484 మంది జనాభాతో కల్లూరు మున్సిపాలిటీగా అవతరించ నుంది. ఈ మేరకు ఆయా గ్రామాల్లో తీర్మానాలు చేసి ఇప్పటికే కలెక్టర్కు నివేదికలు పంపించారు.

### కలెక్టరేట్‌కు నివేదిక...



కల్లూరు మున్సిపాలిటీగా మారనున్న నేపథ్యాన కల్లూరు పంచాయ తీలో గ్రామసభ నిర్వహించగా మెజారిటీ గ్రామస్తులు ఆమోదం తెలిపారు. అంతే కాక విలీనం కానున్న గ్రామాల్లోనూ సభలు నిర్వ హించి కలెక్టరేట్ కు నివేదిక పంపించామని ఈఓ ఎన్.నాగేశ్వరరావు అన్నారు.

## కిష్టారం ఓసిలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

**- ఒక్క రోజులోనే 12,814 టన్నులు అత్యధిక ఉత్పత్తి**

**- ఉద్యోగులు అందరకు స్వీట్స్ పంపిణీ చేసిన పీవో**

**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం కిష్టారం ఉపరితల గనిలో2024,25 ఆర్థిక సంవత్సరంలో సోమవారం ఒక్కరోజులోనే 12,814.660 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి రికార్డు స్థాయిలో కిష్టారం ఓసీ పేరు నిలబెట్టారు. బుధవారం ఓసీలో ప్రాజెక్ట అధికారి ఎంవి నరసింహారావు మాట్లాడుతూ2024,25 ఆర్థిక సంవత్సరంలో ఒక్కరోజులోనే అత్యధిక ఉత్పత్తిని సాధించడానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు సూచనలు సలహాలు రక్షణతో కూడిన జాగ్రత్తలు పాటించడం వల్లే అధిక ఉత్పత్తి సాధించామని పిఓ అన్నారు. ఈనెల 24వ తేదీ సోమవారం ఒక్క రోజులోనే 12,814.660 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించటానికి సహాయ సహకారాలు అందించిన డిపార్ట్మెంట్ కు గని అధికారులకు ఓసి ఉద్యోగులకు ప్రాజెక్ట్ అధికారి ఎంవీ నరసింహారావు కృతజ్ఞతలు తెలియజేసి వారందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన రోజులు ఇదేవిధంగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి కంపెనీ పురో గాభివృద్ధికి పాటుపడాలని పిఓ నరసింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బుడగం రామకృష్ణ ఇంజనీర్ మాధవరావు రక్షణ అధికారి గోపి కిషోర్ ఏఐటిసి ఫిట్స్ సెక్రటరీ భరణి ఐఎన్టీయూసీ సెక్రెటరీ అప్రోచ్ వెల్ఫేర్ అధికారి సందీప్ ఉద్యోగులు హాజరైన వారిలో ఉన్నారు.

## కట్టా బాబుని పరామర్శించిన సండ్ర



**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త:**

ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నకల్లూరు మండల మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ (బాబు) ని బుధవారం పోచారం లో వారి స్వగృహం నందు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర.వెంకటవీరయ్య పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటివద్ద ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వారి వెంట ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, చిన్న కోరుకొండి, పోచారం సొసైటీ చైర్మన్లు చావా వెంకటేశ్వరరావు, నర్వనేని అంజయ్య, మండల నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, షేక్ కమ్లి, అజ్మీర జమలయ్య, సిహెచ్ కిరణ్ కుమార్, పిచ్చిరెడ్డి, బారిష్టర్, జేష్ట.వెంకటేశ్వరావు, మచ్చ హనుమంతరావు, ఖమ్మం పాటి రమేష్, మత్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 29లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

**- సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి**

**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**

గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమైన దృష్ట్యా మండలంలో ఈనెల 29వ తారీకు లోపల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను మండలం స్పెషల్ ఆఫీసర్ టి సునీల్ రెడ్డి కోరారు. సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ మార్కెటింగ్ ఐకెపి పిఏసిఎస్ సంఘాల అధికారులతో స్పెషల్ ఆఫీసర్ టి సునీల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 29వ తారీకు లోపు అయ శాఖల అధికారులు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ టెంట్లు, కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, తదితర మౌలిక సదుపాయాలన్నీ రైతులకు కల్పించాలని సునీల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యోగేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఏఎంసీ నుండి సాంబశివరావు సొసైటీల సీఈవోలు వీరాస్వామి, వెంకటరత్నం, సతీష్, వినయ్, జగన్మోహన్ రెడ్డి, తదితర శాఖల అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.







## మన పాప మన ఇంటికి మణిదీపం..

**- ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో**

**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్ ముల్ ఖాన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో బుగ్గపాడు గ్రామంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్ కనకదుర్గ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కేసర్ లలిత రాజేష్ దంపతులకు జన్మించిన పాపను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ప్రాజెక్టు అధికారి ఎన్ కనకదుర్గలు దంపతులను పాపను సన్మానించి వారికి స్వీట్లను ఈ సందర్భంగా అధికారులు అందజేశారు. అనంతరం పిఓ కనకదుర్గ మాట్లాడుతూ ఆడపిల్ల లు ఇంటికి మహాలక్ష్మి లాంటి వాళ్ళని వారిని అల్లారుముద్దుగా చూసుకుంటూ వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఆడపిల్లలు అంటే బరువు కాదు అనే ఇవక్షతను విడనాడాలని ఆమె సూచించారు. సృష్టికి మూలం స్త్రీ అని విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి ఆడపిల్లల్ని సమాజంలో గౌరవించాలని ఆడవాళ్లు ఏ విషయంలో తక్కువ కాదనే విషయాన్ని సమాజం గుర్తించాలని కనకదుర్గ సూచించారు. ఈ కార్యక్రమంలో గంగారం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అవినాష్ ఎంపీఓ టీ కృష్ణ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమా అంగన్వాడి టీచర్లు కళ్యాణి నాగమణి నాగలక్ష్మి అలివేలు హెచ్ వి ఏ ఎన్ ఎం లు ఆశాలు పలువురు హాజరైన వారిలో ఉన్నారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చిన మట్టా దయానంద్

**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త:**



రంజాన్ నెలను పురస్కరించుకుని ఉపవాస దీక్షలో ఉన్న కల్లూరు మండల ముస్లిం సోదరులందరికీ బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా దయానంద్ ఇఫ్తార్ విందు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్రావు, ఏఎంసీ చైర్మన్ నీరజ చౌదరి, భాగం ప్రభాకర్, సత్యంబాబు, లక్కినేని కృష్ణ, దారా రంగ, ముస్లీమ్ మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలు అంతా మోసం..

## నమ్మించి నట్టేట ముంచారు..

## ఏ హామీ పూర్తిగా అమలు కాలేదు

*కూసుమంచి, మార్చి 26 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయకుంటే భవిష్యత్తులో ఆందోళనలు దశలవారీగా చేయాల్సి వస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీల అమలు కోరుతూ సీపీఎం కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. ధర్నా అనంతరం ఎమ్మార్వో కరుణ శ్రీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మాట్లాడుతూ వినతిపత్రంలో తాను పరిష్కారం చేయగలిగే వాటిని చేస్తానని, మిగతా విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైన వికలాంగులు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. తర్వాత జరిగిన సభలో పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షత వహించగా హాజరైన పార్టీ రాష్ట్ర నాయకులు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ మండలకేంద్రంలో జరుగుతున్నటువంటి ఈ ధర్నా కార్యక్రమం ఈ ఒక్క కూసుమంచి లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల్లో ధర్నాలు, ముట్టడులు జరుగుతా ఉన్నాయని ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు మన రాష్ట్రానికి ప్రియాంక గాంధీని, రాహుల్ గాంధీని తీసుకొని వచ్చి వరంగల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 6 గ్యారంటీల డిక్లరేషన్ చేయడం జరిగింది. అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి హామీలు అమలు పరచడంలో విఫలమై గత ప్రభుత్వం అప్పులు చేసింది అని మేము ఇచ్చిన హామీలను నెరవేర్చడం సాధ్యపడదని మాట్లాడడం



హాస్యాస్పదం అన్నారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎడవల్లి రమణారెడ్డి స్థానిక సమస్యలను పరిష్కరించాలని మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్ రావు, మహిళా సంఘం నాయకురాలు ఎర్రబోయిన భారతి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, వల్లోజు కరుణబాబు, మూడు గన్యా నాయక్ మండల కమిటీ సభ్యులు మందిరి వీరారెడ్డి, చీర్ల రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, హాళవత్ నరసింహా, ఎస్ కే బాబు, రెడ్డి నెల్లూరి వెంగళరావు, రెడ్డి మల్ల వెంకటయ్య, గోపి వెంకన్న, మల్లెపల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మహిళా సంఘం నాయకురాలు వివిధ గ్రామాల నుండి వచ్చిన శాఖ కార్యదర్శి లు గ్రామ కమిటీసభ్యులు, పథకాలకు అర్హులైనటువంటి ప్రజలు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధి సాధించాలంటే 'శిక్షణ' అవసరం

*కూసుమంచి, మార్చి 26 (ప్రభాతవార్త) :*



మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అంశంపై క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం (3వ బ్యాచ్) మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ.. మత్స్యకారులు నగేష్ ఆక్వా ఫార్మ్స్ జుజ్జులరావుపేటలో వెనామీ రొయ్యల పట్టుబడి, పెంపకం గురించి, తెల్ల చేపల పెంపకం, పౌల్ట్రీ కం ఫిష్ కల్చర్ గూర్చి, రాజా ఫిషరీస్ అండ్ ఆర్చిడ్స్, నాచేపల్లి లో తెల్ల చేపలు, రూప్ చందా చేపల పెంపకం గురించి, వెంకటేశ్వర ఫిష్ ఫార్మ్స్ లో తెల్ల చేపలలో వచ్చే వివిధ రోగాల గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. పాలేరులో గల బద్రి ఐస్ ప్లాంట్ సందర్శించి ఐస్ తయారీ మరియు చేపలను పట్టుబడి చేసి ఎగుమతి చేసే సమయంలో ఐస్ వాడడం వలన కలిగే లాభాలను గురించి శాస్త్రవేత్త బి. రవీందర్ వివరించారు. పాలేరు చెరువులో నిర్మించిన పంజ రాలలో చేపల పెంపకం గురించి వివరించారు. బయో ఫ్లాక్ టెక్నాలజీ, కోళ్లు మరియు చేపల పెంపకం, తెల్ల చేప పిల్లల తయారీ కేంద్రం గూర్చి, రంగు చేపల గురించి, ఆక్వాపోనిక్స్ సిస్టం గురించి రైతులకు వివరించారు.

## నవోదయ ఫలితాల్లో 'విజ్ఞాన్ విజన్' ప్రభంజనం..

*కూసుమంచి, మార్చి 26 (ప్రభాతవార్త) :*

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచి గ్రామంలోని విజ్ఞాన్ విజన్ ప్రభంజనం సృష్టించింది. ఇటీవలే నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించగా, మంగళవారం ఫలితాలను నవోదయ సమితి విడుదల చేసింది. కూసుమంచి మండల కేంద్రంలోని విజ్ఞాన్ విజన్ ఆజాద్ కోచింగ్ సెంటర్ నుంచి 36 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, అందులో 14 మంది విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడం అభినందనీయం. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరెస్పాండంట్ కలీం (సాజిద్ పాషా), ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి అని కొనియాడారు. కేవలం నవోదయ మాత్రమే కాకుండా ఆల్ ఇండియా సైనిక్, రాష్ట్రీయ సైనిక్, ఏకలవ్య, సీబీఎస్ఈ పాఠశాలల ప్రవేశ పరీక్షలకు కూడా పిల్లల్ని సిద్ధం చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను మెడల్ తో సత్కరించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఉదయ్, సమతా మరియు ఉపాధ్యాయులు మాధవి, అపర్ణ, శోభా, వెంకన్న, నిహర్ష, తదితరులు పాల్గొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా కరెస్పాండంట్ కలీం తెలియజేసారు.



## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై పి.సంతోష్



*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

టియుసిఐ తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను బుధవారం నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ ప్రారంభించారు. పేద ప్రజలు, కార్మికవర్గం దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను టియుసి కార్మికవర్గం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం పెయింటింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎస్కే.యాకూబ్ హుస్సేన్, కార్యదర్శి పెరుమాల్ల పిచ్చయ్య, నాయకులు పెదపాక వెంకన్న, నవిలె శ్రీనివాసులు, రాజపుత్ర జనార్ధన్‌సింగ్, దాసరి వంశీ, పగిడికత్తుల సాలయ్య, వెంకట్, పసుపులేటి సైదులు, సట్టు శ్రీను పాల్గొన్నారు.

## బోదులబండ పాఠశాలకు హ్యాండ్ మైక్ సెట్ వితరణ

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*



బోదులబండ గ్రామంకు చెందిన సామాజిక సేవకుడు చల్లగుండ్ల వెంకటరామయ్య తన తాత కృష్ణమూర్తి జ్ఞాపకార్థం రూ.7వేలు విలువ గల అహుజ హ్యాండ్ మైక్ సెట్‌ను బుధవారం ఆగ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేంద్రకు వితరణగా అందచేసారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు. కట్టుకాచారం, పైనంపల్లి, తిరుమలాపురంతండా గ్రామాలను సందర్శించి పలు కుంటుబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వె సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, రేగూరి వాసవి, చెరువు స్వర్ణ, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, ఆరెకట్ల గురవయ్య, చిట్టెశెట్టి వెంకటేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, నల్లాని మల్లిఖార్జున్‌రావు, కడియాల నరేష్, జంగం లక్ష్మీనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

త్వరలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. అలాగే, ముజ్జుగూడెం గ్రామం వద్ద త్వరలో ఏర్పాటు చేయనున్న మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని చెప్పారు. బుధవారం జరిగిన సంఘం సర్వసభ సమావేశంలో సొసైటీ జమా ఖర్చుల నివేదికను ఆసంఘం ఇంచార్జ్ కార్యదర్శి వీరబాబు చదివి వినిపించారు. అనంతరం తన్నీరు మాట్లాడుతూ రైతులు సకాలంలో రుణాలు చెల్లించి, తిరిగి కొత్త రుణాలు పొందాలని ఆయన చెప్పారు. ఇటీవల సొసైటీ సిఇవో సత్యాల కోటయ్య అకాల మృతిని పురస్కరించుకుని మృతుడు కోటయ్యకు చెల్లించాల్సిన గ్రాట్యువిటీ, వేతనంఇతరత్రా చెల్లింపులకు సంభందిచి రూ.6లక్షల 56వేల చెక్కును మృతుడు కుటుంబ సభ్యులకు సొసైటీ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ అందచేసారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు రేగళ్ళ రవి, సంఘం సభ్యులు గంటా జగన్నాథం, బొడ్డు స్రవంతి, దండా నాగమణి, పొన్నం శివరావు, మందడి వెంకట్రామారావు, మందడి భుజంగరావు, నల్లాని మల్లిఖార్జున్‌రావు, రైతులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్‌లు ఇవ్వడం హర్షణీయం

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

రంజాన్ పర్వదినోత్సవంను పురస్కరించుకుని భారతదేశం ప్రధాన మంత్రి నరేంద్రమోడి 35 లక్షల మంది ముస్లీమ్ సోదరుల కుటుంబాలకు తోఫా కిట్‌లను అందచేయడం హర్షణీయమని బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో షేక్.షరీఫుద్దీన్ మాట్లాడుతూ ముస్లీమ్ సోదరుల కుటంబులకు రంజాన్ తోఫా కిట్‌లు ఇవ్వడం పట్ల బిజెపి పార్టీ తరుపున ఆయన హర్షం ప్రకటించారు. ఈ తోఫా కిట్‌లను ముస్లీమ్ సోదరులు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షలపైన ఉన్న వారికి రుణమాఫీ చేయం

**- ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం**
**- అసెంబ్లీ సాక్షిగా సంచలన ప్రకటన చేసిన మంత్రి తుమ్మల**
**- ఆందోళనలో రైతులు**

*కొత్తగూడెం, మార్చి 26 - ప్రభాతవార్త:* "ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాం... కానీ వాటిని ఇప్పుడు అమలు చేయడం అంటే చాలా కష్టం... మా వల్ల కాదు... మేం చెప్పిన వాటిలో ఏదో ఒకటి నెరవేరుస్తున్నాం కదాం... చెప్పినట్లుగానే రుణమాఫీ చేశాం... ఇంకా రూ.2 లక్షలకు పైన ఉన్న వారికి రుణమాఫీ చేయడం అంటే కష్టం.. మా వల్లకాదు... మేం చేయం...' ' అంటూ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా... స్వయంగా వ్యవసాయశాఖా మంత్రి చెప్పిన మాటలు ఇవి... ఏంటి ఇవి మినిస్టర్ సార్ చెప్పిన మాటలా అని షాక్ అవుతున్నారా... అవునండి ఎవరో ఒకరు చెప్పారంటే ఏంటో అనుకోవచ్చు కానీ... స్వయానా వ్యవసాయ శాఖా మంత్రే రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా తన మాటను వినిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు తీసుకున్న రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీ మేరకు ఇప్పటి వరకు చేస్తుందిలే... తమ రుణాలు మాఫీ అయి కొత్త రుణాలు వస్తాయిలే అని అనుకొని ఆశగా ఎదురుచూసిన వారు మంత్రి ప్రకటన విని నిర్ఘాంతపోయారు. తమ ప్రభుత్వం ఇక రుణమాఫీ చేయదని చెప్పడంతో కర్షకులు ఆందోళనలో పడ్డారు.

**- రూ.2 లక్షలపైన ఉన్న వారికి రుణమాఫీ చేయం...**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం విడతల వారీగా రూ.50 వేల లోపు, రూ.లక్ష లోపు, రూ.1.50 లక్షల లోపు, ఆ తర్వాత రూ.2 లక్షల లోపు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసింది. అయితే అందులో కూడా అసంపూర్తిగానే రుణమాఫీ జరిగిందని రైతులు చెప్తున్నారు. లక్ష రూపాయలు అంటే ఏదో అనుకోవచ్చు కానీ కొంత మంది రైతులు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు తీసుకున్నా కానీ వారి రుణాల కూడా మాఫీ కాలేదు. ఇదేమిటని అడిగితే మీ పత్రాలు సరిగా లేవని బ్యాంకు అధికారులు చెప్పడం మరీ విడ్డూరంగా అనిపించింది.అ యితే ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందిగా... ఈసారి పూర్తి నమ్మకంతో గెలిపించాం.. మాకు న్యాయం చేస్తారని అనుకున్న రైతుల నడ్డి విరిచే విధంగా మంత్రి ప్రకటన చేయడంతో రైతులు మరింత దిగాలు చెందుతున్నారు. రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేసినా మిగిలిన డబ్బులు బ్యాంకులో కట్టి కొత్త రుణాలు పొందుతామని అనుకున్న వారికి చుక్కెదురైనట్లైంది. నిన్నమొన్నటి వరకు ఇవాళ్ల, రేపు రుణమాఫీ జరుగుతుందని ఆశపడిన వారి ఆశలు నిరాశలయ్యాయి. ఏకంగా మంత్రి ఈ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో వారి ఆశలు అడిఆశలయ్యాయి.

**- రైతులను నిలువునా మోసం చేసిన 'హస్తం...'**

ఎన్నికల సమయంలో హస్తం పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించి అందరి మన్ననలు పొందిందని, ఇప్పుడు తనకేమీ పట్టనల్లుఆ వ్యవహరిస్తు ఇచ్చిన హామీలను సైతం తుంగలో తొక్కడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి అందుకు సంబంధించి ఈ నెల, వచ్చే నెలలో జరుగుతుందని జనవరి నుంచి మూడు నెలల వరకు రైతులను ఊరించి ఇప్పుడు చావుకబురు సల్లగా చెప్పినట్లు మా వల్ల కాదని తేల్చడం ఏంటని అందరూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. రైతే రాజు... రైతు లేనిదే రాజ్యం లేదని గొప్పలు చెప్పే ప్రభుత్వం ఇప్పుడు రైతుల రుణమాఫీ చేయడంలో ఎందుకు వెనకడుగు వేస్తుందని రైతులు వాపోతున్నారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేస్తే మిగిలిన రుణాన్ని మేం చెల్లించుకునేవాళ్లం కదాం అంటూ రైతులు చెప్తున్నారు.

**- ఆందోళనలో రైతులు...**

రూ.2 లక్షల లోపు రుణమాఫీ జరుగుతుంది... మాకు కూడా కొత్త రుణాలు వస్తాయి.. అని అనుకున్న రైతులకు ఎదురుదెబ్బ తగిలినట్లైంది. బ్యాంకుల నుంచి ఫోన్లు చేసి మీరు వడ్డీలు చెల్లిస్తే మీకు కూడా రుణమాఫీ వస్తుందని చెప్పిన అధికారులు ఆగమేఘాల మీద వడ్డీలు కట్టించుకున్నారు... ఇప్పుడు మీకు రుణమాఫీ రాదని ఏకంగా మంత్రి ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా ఎక్కడో ఒక చిన్న మిస్టేక్ ఉందని కారణం చూపిస్తూ రూ.2 లక్షల లోపు ఉన్న రుణాలను కూడా మాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకున్న అధికారులు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మాకు రుణమాఫీ వర్తిస్తుందని, లిస్టులో మీ పేరు వచ్చింది... వడ్డీ కట్టండి అని కట్టేంత వరకు బ్యాంకు అధికారులు వదల్లేదని, ఆ మాట విన్నప్పుడు ఎంతో సంతోసం కలిగిందని, కానీ ఇప్పుడు మంత్రి చెప్పిన మాటతో నిరాశే మిగిలిందని నిట్టూరుస్తున్నారు.

**- అసెంబ్లీ సాక్షిగా సంచలన ప్రకటన చేసిన మంత్రి తుమ్మల**

అసెంబ్లీ సాక్షిగా వ్యవసాయ శాఖా మంత్రి ఏం ప్రసంగం చేస్తారని, ఈసారి రుణమాఫీపైన ఏదో ఒకటి తేలుస్తారు... ఖచ్చితంగా రుణమాఫీ చేస్తారని భావించిన రైతుల కంట కన్నీరే మిగిలంది. అసెంబ్లీ సాక్షిగా రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణాలను మాఫీ చేయం, మా వల్ల కాదని తేల్చి చెప్పేశారు. అయితే రూ.2 లక్షల లోపు ఉన్న రుణాలను కూడా పూర్తిగా మాఫీ చేయలేదని, వాటి విషయం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇంకా రూ.2 లక్షల లోపు రుణమాఫీ కావాల్సి న అర్హులైన రైతులు జిల్లా వ్యాప్తంగా ఉన్నారని, అయినా కానీ వారి ఊసే ఎత్తకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా సన్న ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి కూడా సకాలంలో డబ్బులు వేయడం లేదని, అదే విధంగా కల్యాణలక్ష్మికి డబ్బుతో పాటు తులం బంగారం చెప్పి ఆ మాట కూడా నిలబెట్టుకోలేకపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తమకు హామీ ఇచ్చినట్లుగా రుణమాఫీ చేసి చూపించి ప్రభుత్వం తన చిత్తశుద్దిని నిలబెట్టుకోవాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

**- రుణమాఫీ కోసమే నిరీక్షిస్తున్నాం: బొరా శ్రీనివాసరావు, రైతు, పూసుగూడెం, ములకలపల్లి**



నేను బ్యాంకు ద్వారా పంట రుణం కింద రూ.2,02,000 రుణం తీసుకున్నాను. అయితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ నాకు కూడా వర్తిస్తుందని ఆశపడ్డాను. రెండు లక్షల రెండు వేలు మాత్రమే నా పంట రుణం ఉంది. అయితే వడ్డీ చెల్లించమంటే రుణమాఫీ వర్తిస్తుందని ఆశతో వడ్డీ కూడా చెల్లించాను. తీరా ఇన్ని రోజులు నాన్చిన తర్వాత ప్రభుత్వం చేతులెత్తేసింది. ఏం చేయాలో తెలియని అయోమయంలో పడ్డాను. రుణమాఫీ అయితే వచ్చే డబ్బులతో కొంచమైన అప్పులు తీర్చుకుందామని అనుకున్నాను. కానీ ఈ ప్రభుత్వం రైతులను ఘోరంగా మోసం చేసింది.

**- రూ.3 లక్షలు రుణం తీసుకున్నాను : భట్టు నరేష్, రైతు, అశ్వాపురం**



ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పడంతో మాలో కొత్త ఆశలు చిగురించాయి. మాకు ఏదో ఒక మేలు చేయడానికే ఈ ప్రభుత్వం వస్తుందని భావించి నమ్మి ఓట్లు వేశాం. కానీ మమ్మల్నే నట్టేటా ముంచేశారు. రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తారంటే నేను రూ.3 లక్షల రుణం తీసుకున్నాను. రూ.2 లక్షలు మాఫీ అయితే మిగిలిన రూ.లక్ష రుణాన్ని చెల్లించి కొత్తగా పంట రుణం తీసుకునే వాడినని అనుకున్నా. కానీ తీరా వ్యవసాయ శాఖా మంత్రే చెప్పడంతో కళ్లు బైర్లు కమ్మాయి. దుఃఖం ఆగలేకపోయింది.

**- 420 హామీలే అని తేటతెల్లం అయిపోయింది : కాపు సీతాలక్ష్మీ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కొత్తగూడెం**



ఎన్నికల్లో గెలవడం కోసమే, సీఎం పదవి కోసమే నక్కజిత్తులు పన్ని ప్రజలను, రైతులను, అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా చేయడం లేదు. సీఎం చెప్పినవన్నీ 420 హామీలే అన్ని ఇప్పుడు తేటతెల్లం అయిపోయింది. బీఆర్ఎస్ తరపున రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం. అలవికానీ హామీలు ఇచ్చి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకున్నారు. ఇక ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తారు.

**- చిత్తశుద్ధి ఉంటే హామీలు అమలు చేసి చూపించండి : పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలి. ఆరు గ్యారెంటీలు అంటూ ఎన్నికల ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టి తీరా గెలిచిన తర్వాత తమకేమీ పట్టనట్లుగా ఉంటూ ఇప్పుడు అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెప్పడం సరికాదు. ఇప్పటి వరకు అమలు చేస్తున్న వాటిలో అరకొరగానే లబ్దిదారులకు అందుతోంది. ఉచిత బస్సును ఏర్పాటు చేశారు కానీ సరిపడా బస్సులు కూడా ఏర్పాటు చేయలేదు. కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అన్నారు. ఇప్పుడు బంగారం మాట దేవుడెరుగు కానీ లక్ష రూపాయలు కూడా ఇచ్చే పరిస్థితిలో లేన్నట్లుగా కనిపిస్తోంది. అమలు చేయడం చేతకాకపోతే హామీలు ఎందుకు ఇస్తారు.

## ఆడబిడ్డ పుడితే సంబురం చేయాల్సిందే..

### బిడ్డ పుట్టిన ఇంటికి వెళ్ళిన అధికారులు

### ప్రభుత్వ అధికారుల సమక్షంలో సంబురాలు



*కూసుమంచి, మార్చి 25 (ప్రభాతవార్త) :* జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుడితే అందరం వచ్చి ఆ దంపతులను సన్మానించి, అభినందిస్తామని కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఇటీవలే ప్రకటన చేశారు. ఆదేశాలు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఆయా మండలాల అధికారులు, ఉద్యోగులు ఆడపిల్ల పుడితే ఆ బిడ్డ ఇంటికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పాలేరు గ్రామంలో తంగెళ్ళ లక్షి ్మనర్సు లక్షి ్మ దంపతులకు ఆడబిడ్డ పుట్టింది. విషయం తెలుసుకున్న నియోజక వర్గం స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీవో రామచందర్ రావు, కార్యదర్శి హరీష్, మండలం ఐసీడీఎస్, మండల పరిషత్ అధికారులు బుధవారం పాలేరు గ్రామానికి చేరుకుని ఆ దంప తులను ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆడపిల్ల జననం లక్షి ్మ దేవత జన్మించిందని పెద్దలు చెబుతుంటారని అన్నారు. సృష్టికే మూలమైన ఆడబిడ్డ జన్మించిందంటే ఆ ఇంట్లో సంబురం చేయాలని, జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశాలు మేరకు అధికార పక్షాన సంబరాలు చేస్తున్నామని తెలిపారు. ఆడపిల్ల పుట్టడం శుభసూచకమని అన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు



*ఖమ్మంరూరల్, మార్చి 25 (ప్రభాతవార్త) :* వరంగల్ క్రాస్ రోడ్ నందు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు.దయాకర్ రెడ్డి, ఎధులాపురం మున్సి పల్ కమిషనర్ ఆళ్ళ.శ్రీనివాస్ రెడ్డి ,ఖమ్మం రూరల్ మండల ఎం ఆర్ ఓ రామ్ ప్రసాద్ ,రూరల్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు ,ఖమ్మం ఎం పి రామసహాయం.రఘురాం రెడ్డి సహాయకులు కొప్పుల.చంద్ర శేఖర్ పాల్గొన్నారు. రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.అలాగే వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు సాధిక్ అలి , మోలి సాబ్ ఆరిఫ్ ఖాన్,సాధర్ సాబ్ మన్సూర్ అలీ, గౌస్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కూసుమంచి, మార్చి 26 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండలంలోని పెరికసింగారం, కూసుమంచి ఫీడర్ల పరిధిలో నేడు (గురువారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయా ఏరియాల పరిధి ఏఈలు అశోక్, తావుర్యా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా లైన్ల కింద చెట్లు నరికివేత కార్యక్రమం ఉంటుందని, లైన్లలో స్వల్ప మరమ్మతుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ అంతరాయం పెరికసింగారం ఫీడర్ పరిధిలో పెరికసింగారం, గట్టుసింగారం, రాజుపేట, జక్కేపల్లి, గోరీలపాడు, చాంప్లా తండ, భగవాన్ తండా, తుమ్మలతండా గ్రామాలలో, కూసుమంచి ఫీడర్ పరిధిలో కూసుమంచి, తురకగూడెం, గురవాయిగూడెం, కోక్యాతండ, లోక్యాతండ, గంగబండతండ గ్రామాలలో ఉదయం 8గంటలనుంచి 10 గంటల వరకు అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.